
ANDHRAJYOTHY

ఆంధ్రజ్యోతి



పల్నాడు జిల్లా వార్తలు

5

మంగళవారం 17 సెప్టెంబరు 2024



విపత్తులోనూ.. విజయ ధంకా

- చెక్కు చెదరని ప్రకృతి వ్యవసాయ పంటలు
- ఎరువులు వాడక పోవటంతో వెంటనే ఇంకిపోయిన నీరు
- వేర్లు పొడవుగా పెరగడంతో చావు తప్పించుకున్న మొక్కలు
- వెంటనే తేరుకున్న వరి, పత్తి, పసుపు పొలాలు
- శాస్త్రవేత్తల పరిశీలనలో విస్తుపోయే వాస్తవాలు



ప్రకృతి వ్యవసాయ పత్తి పంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

గుంటూరు సిటీ, సెప్టెంబరు 16 : ప్రకృతి వ్యవసాయ రంగం గుంటూరు జిల్లాలో కొత్త రికార్డును సృష్టించింది. ఈ నెల ఆరంభంలో సంభవించిన విపత్తును ప్రకృతి వ్యవసాయం పూర్తిగా జయించింది. ఈ విషయాన్ని వ్యవసాయ శాస్త్రవేత్తలు ప్రకటించారు. వరదలు తర్వాత వ్యవసాయ క్షేత్రాలు సందర్శించిన శాస్త్రవేత్తలు ఆసక్తికరమైన సంగతులు తెలిపారు. సంప్రదాయ పద్ధతుల్లో సాగు చేసిన వరి, పత్తి, పసుపు పొలాలు వారం రోజుల నీటి మునక తర్వాత కూడా పచ్చగా కళకళ లాడుతూ కనిపించాయి.మొక్కలు ఒకటి, రెండు రోజులకే పూర్తిగా తిప్పుకొని యథాస్థితికి చేరాయి. ప్రకృతి వ్యవసాయ పద్ధతి ఆచరించిన పొలాల్లో ఒక్క మొక్క కూడా వరద తాకిడి వల్ల చనిపోలేదు.పక్కనే ఉన్న రసాయన ఎరువులు, పురుగు మందులు వాడిన పొలాల్లో రోజుల తరబడి నీళ్ళు నిలబడి ఉండగా, ఈ పొలాల్లో మాత్రం పడ్డ నీరు వెంటనే ఇంకిపోయింది. శాస్త్రీయంగా సాగిన సర్వేలో శాస్త్రవేత్తలు పరిశీలించిన అనేక అంశాలు ఆసక్తిని కలిగించేవిగా ఉన్నాయి.

పచ్చిరొట్టతో తప్పిన ప్రమాదం

ప్రధాన పంట కంటే ముందు వేసిన 30 రకాల పచ్చిరొట్ట వల్ల ప్రమాదం నుండి మొక్కలు తప్పించుకున్నాయి. కేవలం పచ్చిరొట్ట మాత్రమే వాడిన పొలాల్లో వరద నీరు భూమిలోకి ఇంకిపోవటానికి 25 నిమిషాల సమయం పట్టింది. రసాయన ఎరువులు వాడిన పొలాల్లో నీరు ఇంకేందుకు 1.30 గంటల సమయం పట్టినట్లు తేలింది. పచ్చిరొట్ట వాడిన ప్రకృతి వ్యవసాయ పొలాల్లో మొక్కల వేర్లు కూడా పొడవుగా పెరిగాయి.వేర్ల చుట్టూ దుబ్బు ఎక్కువగా కట్టటం, మట్టి ఎక్కువ చేరివుండటం వల్ల వారం రోజుల ముంపు తర్వాత కూడా మొక్కలు చనిపోలేదు. శాస్త్రవేత్తలు రసాయనిక పొలాల్లోని మొక్కలకు పెరిగిన వేర్లను కూడా కొలత వేయగా అవి పీలగా పెరిగినట్లు గుర్తించారు. దుబ్బు పెద్దగా లేకపోవడం,భూమి లోపల మొక్క చుట్టు మట్టి పెద్దగా లేకపోవడం వల్ల గాలికి, వరదకు పంట పడిపోయినట్లు గమనించారు. వారం రోజులు నీటిలో మునిగినా ప్రకృతి వ్యవసాయ పొలాల్లోని పంటలకు చీడ, పీడ లు సోకలేదు. భూమిలో మిత్ర పురుగుల నిష్పత్తి ఎక్కువగా ఉన్నట్లు తేలింది.

కోడి గుడ్డు, నిమ్మరసం మహా ఔషధం

వరద నీరు పోయిన తర్వాత ప్రకృతి వ్యవసాయ పంటలకు రైతులు కోడి గుడ్డు, నిమ్మరసం కలిపిన ద్రావణాన్ని పిచికారీ చేశారు. అదే మహా ఔషధం లా పనిచేసి మొక్క మరింత బలంగా మారింది. 250 మిల్లీ లీటర్ల కోడి గుడ్డు, నిమ్మరసం ద్రావణాన్ని 100 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయటం వల్ల మొక్కకు మేలు జరిగినట్లు శాస్త్రవేత్తలు గమనించారు.ఈ ద్రావణం పిచికారీకి ఎకరాకు కేవలం రూ. 100 మాత్రమే ఖర్చు చేసినట్లు తెలుస్తోంది. రసాయన పొలాల్లో మాత్రం రైతులు వరద తర్వాత వేలాది రూపాయలు వెచ్చించి బలం మందులు వేశారు. అయినా అవి ఇంకా తిప్పుకోలేదు.

దెబ్బతిన్న పసుపు

వరద వల్ల పసుపు పంట బాగా దెబ్బ తిన్నట్లు తేలింది. చాలా చోట్ల మొక్కలు పూర్తిగా పసుపు బారి పోయి ఎండిపోయాయి. ప్రకృతి వ్యవసాయ క్షేత్రంలో మాత్రం పసుపు పంట నిక్షేపంగా ఉంది. ఒక్క మొక్క కూడా పసుపు బారలేదు. అలాగే వరి దుబ్బులు కూడా బలంగా ఉండటం వల్ల ఎక్కడా పసుపు బారిన దాఖలాలు లేవని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

రెండు బృందాలతో సర్వే

వరద తర్వాత పంట పొలాలు పరిశీలించేందుకు రైతు సాధికార సంస్థ రెండు బృందాలను జిల్లాకు పంపింది. కిరణ్మయి, హిమ బిందు, బాషా, గురవయ్య, పద్వీరాజ్ ఈ బృందాల్లో వున్నారు. జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు మేనేజర్ రాజకుమారి నేతృత్వంలో ఈ బృందాలు లాం, వల్లభాపురం, ముట్లూరు, కొల్లిపర, అత్తోట, హనుమాన్‌పాలెం, పెదకొండూరు గ్రామాల్లో పర్యటించి పంట పొలాలను పరిశీలించి శాస్త్రీయ సర్వే నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయ రైతులు, రసాయనిక రైతులను కలిసి పొలాల్లో ఉన్న పరిస్థితిని అత్యాధునిక టెక్నాలజీ తో అంచనా వేశారు. రెండు పొలాల్లో ఉన్న తేడాను రైతులకు ప్రత్యక్షంగా చూపించారు. విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్‌లను ఇందులో భాగస్వామ్యం చేశారు.

ప్రకృతి పంటలు విపత్తును జయించాయి..

జిల్లాలోని ప్రకృతి వ్యవసాయ పంటలు విపత్తును జయించాయి. వారం రోజులు నీటిలో ఉన్నప్పటికీ ఒక్క మొక్క చనిపోలేదు. జిల్లా లో 10 వేల మంది కి పైగా రైతులు సాగు చేసిన పత్తి, వరి, పసుపు పంటలు అధిక వర్షపాతాన్ని తట్టుకొని మనుగడ సాధించాయి. ఇది ప్రకృతి రైతుల విజయం అని చెప్పవచ్చు.

- రాజకుమారి, ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు మేనేజర్

ఐదేళ్ల నిర్లక్ష్యం.. సాగునీటి వ్యవస్థ నిర్వీర్యం



కంప చెట్లు పెరిగి అధ్వానంగా ఉన్న గోవిందాపురం కాలువ

- అస్తవ్యస్తంగా సాగునీటి కాలువలు
- అసలు పట్టించుకోని వైసీపీ ప్రభుత్వం
- దిద్దుబాటు దారిలో కూటమి ప్రభుత్వం
- సాగునీటి సంఘాల ఎన్నికలకు కసరత్తు

రెండు నెలల్లో ఎన్నికల నిర్వహణకు సమాయత్తం

వైసీపీ ప్రభుత్వం సాగునీటి వ్యవస్థలను నిర్వీర్యం చేసింది. ఐదేళ్ల పాలనలో కాలువల నిర్వహణను గాలికొదిలేసింది. కాల్వల నిర్వహణకు నిధులు నిలిపివేసి వాటిని అధ్వానంగా మార్చేసింది. జల వనరుల శాఖలో ఖాళీలనూ భర్తీ చేయలేదు. సిబ్బంది కొరత నీటి నిర్వహణలో సమస్యలు తలెత్తుతున్నాయి. అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం సాగునీటి రంగం బలోపేతానికి చర్యలు చేపట్టింది. సాగునీటి వ్యవస్థ ప్రక్షాళనకు శ్రీకారం చుట్టింది. నీటి పారుదల వ్యవస్థలో పర్యవేక్షణలో కీలకమైన సాగునీటి ఎన్నికల నిర్వహణకు పచ్చ జెండా ఊపింది. ఎన్నికల నిర్వహణకు కసరత్తు ప్రారంభమైంది. రెండు నెలల్లో ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించినప్పటికీ భారీ వర్షాలు.. వరదలతో ఈ ప్రక్రియకు కొంత మేర అవాంతరం ఏర్పడింది.

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

సాగునీటి వినియోగదారుల సంఘాలు సాగునీటి వ్యవస్థలో కీలకమైనవి. నాగార్జునసాగర్ కుడికాలువ ప్రాజెక్టు కమిటీ పల్నాడు, గుంటూరు, బాపట్ల జిల్లాల పరిధిలో 259 నీటి సంఘాలు, 30 డిస్ట్రిబూటరీ కమిటీలు ఉన్నాయి. వీటికి ఎన్నికల నిర్వహణను వైసీపీ ప్రభుత్వం విస్మరించింది. దీంతో సాగు నీటి కాలువల నిర్వహణలో రైతుల పాత్రను తొలగించినట్లయింది. సాగునీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహిస్తే సాగు నీటి సరఫరా.. కాలువ మరమ్మతుల్లో అవి కీలక పాత్ర పోషిస్తాయి. ఈ దిశగా ప్రభుత్వం చేపట్టిన చర్యల్లో భాగంగానే నీటి సంఘాలకు ఎన్నికలు జరుగనున్నాయి. సాగునీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించకపోవడంతో రైతులు అవస్థలు పడ్డారు. 2015లో సాగునీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించారు. వీటి పదవీ కాలం ముగిసినా వైసీపీ ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించలేదు. దీంతో జలవనరుల నిర్వహణ గాడి తప్పింది. కాలువలు పూడికతో నిండి అధ్వానంగా తయారయ్యాయి.

నీటి తీరువా నిధులు దారి మళ్లింపు..

సాగర్ కాలువల మరమ్మతులకు ఇవ్వాల్సిన నిధులను వైసీపీ ప్రభుత్వం దారి మళ్లించుకుంది. రైతులు ఏటా నీటి తీరువా చెల్లిస్తారు. నీటి శిస్తు ద్వారా వచ్చిన ఆదాయాన్ని పంచాయతీలకు ఐదు శాతం కేటాయిస్తారు. 80 శాతం నిధులను మైనర్ ఇరిగేషన్, మేజర్ ఇరిగేషన్‌లకు కేటాయించాలి. సాగు నీటి సంఘాల ఎన్నికలు జరగకపోవడంతో సంబంధిత అధికారులకే నీటి సంఘాల బాధ్యతలను అప్పగించారు. ప్రాజెక్టు కమిటీ బాధ్యతలను ఎస్సీకి, డిస్ట్రిబ్యూటరీ కమిటీల బాధ్యతలను ఈఈలకు, నీటి సంఘాల బాధ్యతలను డీఈ, జెఈలకు అప్పగించారు. నీటి సంఘాలు లేకపోవడంతో కాలువల పనుల పర్యవేక్షణను అధికారులకు అప్పగించారు. నీటి తీరువాకు సంబంధించిన నిధులను కాడా సాగునీటి కమిటీల వారీగా కేటాయిస్తుంది. ఈ ప్రక్రియ పూర్తిగా నిలిచిపోయింది. వసూలైన నీటి తీరువాలో 80 శాతం నిధులను నీటి సంఘాలకు కేటాయించాలి. ఈ నిధుల్లో సగం మేజర్, సగం మైనర్ ఇరిగేషన్‌లకు కేటాయించాలి. 10 శాతం పరిపాలనకు వినియోగిస్తారు. 15 శాతం నిధులను డిస్ట్రిబ్యూటరీ కమిటీలకు, 14 శాతం నిధులను ప్రాజెక్టు కమిటీకి కేటాయించాలి. ఇలా కేటాయింపులు ఐదేళ్లుగా జరుగలేదు. నీటి తీరువా నిధులు కాడాకు చేరుతాయి. అక్కడి నుంచి నీటి సంఘాలకు దామాషా ప్రకారం కాడా నిధులు కేటాయించాలి. సదరు నిధులు కాడాకు చేరకపోవడంతో కాలువల మరమ్మతులు చేపట్టలేదు. ఏటా సాగర్ ఆయకట్టు పరిధిలో నీటి తీరువా ఏటా రూ 20 నుంచి 21 కోట్లు వస్తుందని అంచనా. రైతులు చెల్లించే నీటి తీరువాపై కాలువల మరమ్మతులు ఆధారపడి ఉంటాయి. ఈ నిధులను కాడాకు చేరకుండా వైసీపీ ప్రభుత్వం దారిమళ్లించి కాలువల మరమ్మతులకు మొండిచేయి చూపింది. గత ఐదేళ్లుగా నీటి తీరువా నిధులను ప్రభుత్వం విడుదల చేయకపోతుండటంతో కాలువలు మరమ్మతులకు నోచుకోక అధ్వాన్నంగా మారాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సాగునీటి సంఘాల ప్రాధాన్యాన్ని గుర్తించింది. ఎన్నికల నిర్వహణ ప్రక్రియకు ఆదేశించింది. తొమ్మిదేళ్ల తర్వాత సదరు సంఘాలకు ఎన్నికలు జరగనుండటంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



నరసరావుపేటలోని ప్రాజెక్టు కమిటీ, డీసీ కార్యాలయాలు

సిబ్బంది కొరత..

సాగు నీటి సంఘాల ఎన్నికలకు సంబంధించి రైతులకు ఓటు హక్కు కల్పిస్తారు. భూమి, పట్టాదారు పాసు పుస్తకం ఉంటే రైతులను ఓటర్లుగా గుర్తిస్తారు. సా గునీరు సరఫరా చేసే ప్రాంతాల్లో భూములు ఉన్న రైతుల్ని ఓటర్లుగా గుర్తిస్తారు. సర్వే నెంబర్లు ఆధారంగా సాగునీటి సంఘాల వారీగా ఓటర్లను కేటాయిస్తారు. ఈ ప్రక్రియలో రెవెన్యూ శాఖ కీలక పాత్ర పోషిస్తుంది. రెవెన్యూ, జలవనరుల శాఖలు ఎన్నికల బాధ్యతలు నిర్వహిస్తారు. ప్ర భుత్వ ఉత్తర్వు మేరకు సాగునీటి సంఘాల ఎన్నికలకు సంబంధిం చిన ప్రాథమిక వివరాలను ప్రభుత్వానికి అందించినట్టు సదరు అధికారులు తెలిపారు. అ యితే ఎన్నికల నిర్వ హణకు సిబ్బంది కొరత నెలకొంది. జలవనరుల శాఖలో భారీగానే ఖాళీలు ఉన్నాయి. వీటిని భర్తీ చేయకుంటే ఎన్నికల నిర్వ హణకు ఇబ్బందులు ఏర్పడతాయన్న వాదన సదరు శాఖలో వినిపిస్తోంది.

జీవో నెంబరు. 85 అమలు చేస్తే ఆదాయమే



మిర్చి యార్డులో ప్రతిబంధకాలు

అమలైతే రూ. 30 కోట్లకు పైగా ఆదాయం ● విజిలెన్స్ విచారణతోనైనా పరిస్థితిలో మార్పు వచ్చేనా? ● మరికొన్ని నెలల్లో రెన్యువల్‌కు రానున్న 230కి పైగా లైసెన్సులు

గుంటూరు, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి): గుంటూరు మిర్చియార్డులో కమీషన్ ఏజెంట్స్ లైసెన్సుల రెన్యువల్‌కు సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబరు. 85 అమలుకు నోచుకోవడం లేదు. గత ప్రభు త్వ హయాంలో అప్పటి మార్కెటింగ్ స్పెషల్ సెక్రెటరీ అంతకు ముందు జారీ చేసిన జీవో నెంబరు. 57ని సవరిస్తూ దీనికి ఉత్తర్వులు ఇచ్చారు. ఈ ఉత్తర్వులు యథాతథంగా అమలు చేస్తే ఒక్క మిర్చి కమీషన్ ఏజెంట్ లైసెన్సుల రెన్యువల్స్ రూపంలోనే దాదాపుగా రూ. 30 కోట్లకు పైగా ఆదాయం మిర్చియార్డుకు సమకూరుతుంది. మిర్చి వ్యాపారస్తుల తో పాటు మరికొంతమంది పండ్లు, కూరగాయలు వంటివి విక్రయించే వారు కూడా లైసెన్సులు పొంది ఉన్నారు. వారి నుంచి కూడా ఆదాయం సమకూరేది. అయితే పాలకులు, అధికారులు కలిసి కమీషన్ ఏజెంట్లకు దొంగదారులు చూపించి జీవో అమలుపై వారు స్టే తెచ్చుకునేలా చేసి యార్డు ఆదాయానికి గండి కొట్టేశారు. కొన్ని నెలల్లో వందల సంఖ్యలో లైసెన్సులు రెన్యువల్‌కు రానుండటం, మరోవైపు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం చేపట్టిన విచారణ దృష్ట్యా కనీసం ఇప్పుడైనా జీవో నెంబరు. 85 అమలుకు అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలన్న వాదన వినవస్తున్నది.

తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో కమీషన్ ఏజంట్ల లైసెన్సుల రెన్యువల్ కోసం వ్యాపారస్తులను వారి టర్నోవర్ ఆధారంగా ఆరు కేటగిరీలుగా చేసింది. టీవోటీ రూ. కోటి లోపు ఉంటే ఎన్‌ఎస్‌సీ బాండ్స్/నగదు రూపంలో డిపాజిట్ రూ. 50 వేలు, స్థిరాస్థి రూ. లక్ష విలువ చేసేది ఇవ్వాలి. టీవోటీ రూ. కోటి నుంచి రూ. 3 కోట్లు ఉంటే డిపాజిట్ రూ. లక్ష, స్థిరాస్తి రూ. 3 లక్షలు, టీవోటీ రూ. 3 కోట్ల నుంచి రూ. 5 కోట్ల మధ్యన ఉంటే డిపాజిట్ రూ. 2 లక్షలు, స్థిరాస్తి రూ. 6 లక్షలు, టీవోటీ రూ. 5 కోట్ల నుంచి రూ. 10 కోట్ల మధ్యన ఉంటే డిపాజిట్ రూ. 3 లక్షలు, స్థిరాస్తి రూ. 9 లక్షలు, టీవోటీ రూ. 10 కోట్ల నుంచి రూ. 20 కోట్ల మధ్యన ఉంటే రూ. 5 లక్షల డిపాజిట్ రూ. 15 లక్షల స్థిరాస్తి, టీవోటీ రూ. 20 కోట్లు ఉంటే రూ. 10 లక్షల డిపాజిట్, రూ. 25 లక్షల స్థిరాస్థి సెక్యూరిటీలను అందజేయాలి. అయితే ఇవి భారంగా ఉన్నాయని కమీషన్ ఏజంట్‌లు కోర్టులను ఆశ్రయించి అప్పట్లో జీవోపై స్టే తెచ్చుకొన్నారు.

కాగా వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ జీవోని సమీక్ష చేసి వ్యాపారస్థులను మూడు కేటగిరీలలోకి తీసుకొచ్చింది. దాని ప్రకారం పండ్లు, కూరగాయల వ్యాపారం చేసే ఏజంట్‌ల టర్నోవర్ రూ. కోటి లోపు ఉంటే రూ. 50 వేలు, టీవోటీ రూ. కోటి నుంచి రూ. 5 కోట్ల మధ్యన ఉంటే రూ. లక్ష, టీవోటీ రూ. 5 కోట్లు దాటితే రూ. 2.50 లక్షలు బ్యాంక్ గ్యారెంటీగా నిర్ణయించింది. ఇతర వ్యాపారస్థులు రూ. లక్ష, రూ. 2 లక్షలు, రూ. 5 లక్షలు చెల్లించాలి. ఎస్ఎస్‌టీలు అయితే రూ. 50 వేలు డిపాజిట్ చెల్లిస్తే సరిపోతుంది. దీని ప్రకారం మిర్చియార్డులో వ్యాపారం చేసే దిగుమతి వ్యాపారస్తులంతా వారి టర్నోవర్ రూ. 5 కోట్లకు పైగా ఉండే కేటిగిరీలోకి వస్తారు. దాంతో రూ. 5 లక్షల సెక్యూరిటీ డిపాజిట్‌ని చెల్లించాల్సి ఉంటుంది. దీని ప్రకారం మిర్చియార్డులో 630 వరకు కమీషన్ ఏజంట్ లైసెన్సులున్నాయి. వీరిలో ఏ పది మందో తప్పితే మిగతా ఎవరూ రూ. 5 లక్షల డిపాజిట్ చెల్లించకుండానే 2023లో ఏవేవో కోర్టు ఉత్తర్వులంటూ ఐదేళ్ల పాటు 2028 వరకు లైసెన్సులు రెన్యువల్ చేయించుకొన్నారు. ఈ క్రమంలో భారీ మొత్తంలోనే అప్పటి పాలకులకు నగదు ముట్టజెప్పారన్న ఆరోపణల పైనే ఇప్పుడు విజిలెన్స్ విచారణ జరుపుతున్నది. అదే జీవో నెంబరు. 85 ప్రకారం రూ. 5 లక్షల డిపాజిట్ కనక వారితో కట్టించుకొని ఉంటే మిర్చియార్డుకు బ్యాంక్ గ్యారెంటీ రూపంలో రూ. 31.50 కోట్లు వచ్చి ఉండేవే. ఈ ఆదాయానికి గండి పడింది. కాగా మరో 230కి పైగా లైసెన్సులు రాబోయే ఐదు, ఆరు నెలల్లో రెన్యువల్‌కు రాబోతోన్నాయి. ఈ నేపథ్యంలో కనీసం వాటికి అయినా రూ. 5 లక్షల డిపాజిట్ వసూలు చేస్తారో, లేదో చూడాలి.

విద్యా ప్రమాణాలు పెరిగితే

సమాజానికి మేలు

- బాలోత్సవ్ ఉపాధ్యాయ అభినందన సభలో ఎంపీ లావు

నరసరావుపేట కల్చరల్, సెప్టెంబరు 16: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు, నాణ్యత పెరిగితేనే సమాజానికి మేలని నరసరావుపేట లోక్‌సభ సభ్యుడు లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. సోమవారం పట్టణంలోని ప్యారడైజ్ ఫంక్షన్ హాల్‌లో పల్నాడు బాలోత్సవం కమిటీ నిర్వహించిన ఉత్తమ ఉపాధ్యాయుల అభినందన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు బాధ్యతతో పని చేసినప్పుడే గుర్తింపు వస్తుందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బాగా పనిచేస్తున్నారని కితాబునిచ్చారు. కేవలం బదిలీల గురించి మాత్రమే కా కుండా పాఠశాలకు కావల్సిన వసతుల గురించి ప్రజాప్రతినిధులను కోరినప్పుడు జనంలో మంచి అభిప్రాయం కలుగుతుందన్నారు.



సభలో మాట్లాడుతున్న ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు

విద్యార్థులను తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే : డాక్టర్ అరవింద బాబు

విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని, తనకు విద్య నేర్పిన గురువుల వలనే తాను ఈ స్థాయికి వచ్చానని శాసన సభ్యుడు డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. ఉపాధ్యాయుల ఉద్యమం చూసి ప్రభుత్వాలు గడగడలాడాయని అన్నారు. ఉపాధ్యాయులు బడిమానివేసిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. అవార్డుపొందిన 67మంది ఉత్తమ ఉపాధ్యాయులను అయన అభినందించారు. తొలుత మహిళా ఉపాధ్యాయులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సభకు బాలోత్సవం కమిటీ ప్రధాన కార్యదర్శి కట్టా కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఇటీవల జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన ఉపాధ్యాయులను సత్కరించారు. అనంతరం పల్నాడు బాలోత్సవం సావనీర్‌ను ఆవిష్కరించారు. సభలో జనసేన నాయకులు సయ్యద్ జిలాని, తెలుగుదేశం పార్టీ నాయకులు నల్లపాటి రాము, కపలవాయి విజయకుమార్, ఎ.ఎం రెడ్డి కళాశాలల అధినేత అట్లూరి శాంతి, బాలోత్సవం అధ్యక్షుడు ఆక్స్‌ఫర్డ్ రాజారెడ్డి, ఎంబీ విజ్ఞాన కేంద్రం సభ్యులు యూవీ రామరాజు, కేజీబీవీ డైరెక్టర్ మధుసూదనరావు, అమరావతి బాలాజి, ప్రసాద్, భాగేశ్వరీదేవి, ఉస్మాన్, రామిరెడ్డి, భాగ్యశ్రీ, ఎస్కే గౌస్, మేడా సాంబశివరావు బాలోత్సవం సభ్యులు పాల్గొన్నారు.



7లో..

పంచాయతీ రాజ్ గెస్ట్‌హౌస్‌లో కోడెల, ఎన్‌టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కన్నా లక్ష్మీనారాయణ

పదవులకు వన్నె తెచ్చిన కోడెల

- జిల్లా రాజకీయాల్లో శివప్రసాదరావుది చెరగని ముద్ర
- 5వ వర్ధంతి సభలో ఎమ్మెల్యే కన్నాలక్ష్మీనారాయణ



నరసరావుపేట పట్టణంలోని ప్రకాష్‌నగర్‌లో మాజీ స్పీకర్ కోడెల శివప్రసాదరావు 5వ వర్ధంతి సందర్భంగా జరిగిన విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, వేదికపై ఎమ్మెల్యే అరవిందబాబు, డాక్టర్ కోడెల శివరాం, తదితరులు

ఏఎన్‌యూలో అంటకాగిన అనుచరులదే రాజ్యం!

7లో..

సీఐలపై వేటుకు రంగం సిద్ధం

చట్టాన్ని నిబంధనలను తుంగలో తొక్కి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న సీఐలు

మేనేజ్‌మెంట్ కోర్సుల్లో ప్రవేశానికి క్యాట్

దరఖాస్తు గడువు తేదీ సెప్టెంబరు 20కి పొడిగింపు



మేనేజ్‌మెంట్ కోర్సుల్లో ప్రవేశాలకు ఉద్దేశించిన పరీక్ష 'కామన్ అడ్మిషన్ టెస్ట్(క్యాట్)' దరఖాస్తు గడువు తేదీని పొడిగించారు. అర్హులైన అభ్యర్థులు సెప్టెంబరు 20వ తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఆన్‌లైన్ కంప్యూటర్ ఆధారిత విధానంలో నిర్వహించే క్యాట్‌లో సాధించిన పర్సంటైల్ ఆధారంగా సీట్లను కేటాయిస్తారు. క్యాట్ స్కోరు ఆధారంగా ఐఐఎంలే కాకుండా ఇతర ప్రముఖ కళాశాలలు కూడా సీట్లను భర్తీ చేస్తాయి. ఈ ఏడాది పరీక్షను దేశవ్యాప్తంగా 170 నగరాల్లో నిర్వహించనున్నారు.

ఐఐఎంలు: ముంబయి, అమృత్‌సర్, బెంగళూరు, బోధ్ గయా, కోల్‌కతా, ఇండోర్, జమ్ము, కాశీపూర్, కోజికోడ్, లఖ్‌నవూ, నాగ్‌పూర్, రాయ్‌పూర్, రాంచీ, రోహ్‌తక్, సంబల్‌పూర్, షిల్లాంగ్, సిర్మౌర్, తిరుచిరాపల్లి, ఉదయపూర్, విశాఖపట్నం.

అర్హత: కనీసం 50 శాతం మార్కులతో బ్యాచిలర్స్ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు 45 శాతం మార్కులు చాలు. డిగ్రీ చివరి సంవత్సరం పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.

పరీక్ష విధానం: ఆన్‌లైన్‌లో నిర్వహిస్తారు. పరీక్షలో మూడు విభాగాలు ఉంటాయి. సెక్షన్-1 వెర్బల్ ఎబిలిటీ అండ్ రీడింగ్ కాంప్రహెన్షన్, సెక్షన్-2 డేటా ఇంటర్‌ప్రిటేషన్ అండ్ లాజికల్ రీజనింగ్, సెక్షన్-3 క్వాంటిటేటివ్ ఎబిలిటీ నుంచి ప్రశ్నలు ఇస్తారు. ప్రతి ప్రశ్నకు మూడు మార్కులు కేటాయించారు. పరీక్షలో ఉత్తీర్ణులైన వారికి ఆయా సంస్థలు గ్రూప్ డిస్కషన్స్, రిటెన్ ఎబిలిటీ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూస్ నిర్వహించి తుది ఎంపికను చేపడతాయి.

రిజిస్ట్రేషన్ ఫీజు: రూ.2500. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగ అభ్యర్థులు రూ.1250 చెల్లించాలి.

తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు: అనంతపురం, చిత్తూరు, గుంటూరు, కాకినాడ, కర్నూలు, నెల్లూరు, రాజమండ్రి, శ్రీకాకుళం, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం, విజయనగరం, హైదరాబాద్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్.

దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 20

అడ్మిట్ కార్డ్ డౌన్‌లోడ్: నవంబరు 5 నుంచి 24 వరకు

పరీక్ష తేదీ: నవంబరు 24

ఫలితాల ప్రకటన: జనవరి రెండో వారంలో

వెబ్‌సైట్: https://iimcat.ac.in/

దిక్సూచి DIKSUCHI

ఎన్‌జీ రంగా వర్సిటీలో ఎన్‌ఆర్ఐ కోటా

గుంటూరులోని ఆచార్య ఎన్‌జీ రంగా అగ్రికల్చరల్ యూనివర్సిటీ- పీజీ, పీహెచ్‌డీ ప్రోగ్రామ్‌లలో ఎన్‌ఆర్ఐ/ఎన్‌ఆర్ఐ స్పాన్సర్డ్ కోటా సీట్ల భర్తీకి దరఖాస్తు గడువు పొడిగించింది. అకడమిక్ మెరిట్, ఇంటర్వ్యూల ఆధారంగా ప్రవేశాలు కల్పిస్తారు. ప్రవాస భారతీయుల పిల్లలు, వారు స్పాన్సర్ చేసిన బంధువుల పిల్లలు దరఖాస్తు చేసుకోవచ్చు. పీజీ ప్రోగ్రామ్ వ్యవధి రెండేళ్లు. ఇందులో నాలుగు సెమిస్టర్లు ఉంటాయి. పీహెచ్‌డీ వ్యవధి మూడేళ్లు. ఇందులో ఆరు సెమిస్టర్లు ఉంటాయి. గరిష్ఠంగా ఏడేళ్లలో పూర్తిచేసే వీలుంది.



స్పెషలైజేషన్‌లు

అగ్రికల్చర్: జెనెటిక్స్ అండ్ ప్లాంట్ బ్రీడింగ్, ప్లాంట్ పాథాలజీ, సీడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, మైక్రో బయాలజీ, సాయిల్ సైన్స్, మాలిక్యులర్ బయాలజీ అండ్ బయోటెక్నాలజీ, ప్లాంట్ ఫిజియాలజీ, ఎంటమాలజీ, ఆగ్రోనమీ, అగ్రికల్చరల్ ఎకనామిక్స్, అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ ఎడ్యుకేషన్, అగ్రికల్చరల్ స్టాటిస్టిక్స్, అగ్రి బిజినెస్ మేనేజ్‌మెంట్.

అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ: సాయిల్ అండ్ వాటర్ కన్జర్వేషన్ ఇంజనీరింగ్, ప్రాసెస్ అండ్ ఫుడ్ ఇంజనీరింగ్, ఫామ్ మెషినరీ అండ్ పవర్ ఇంజనీరింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ టెక్నాలజీ.

కమ్యూనిటీ సైన్స్(హోమ్ సైన్స్): ఫుడ్ అండ్ న్యూట్రిషన్, హ్యూమన్ డెవలప్‌మెంట్ అండ్ ఫ్యామిలీ స్టడీస్, రిసోర్స్ మేనేజ్‌మెంట్ అండ్ కన్స్యూమర్ సైన్స్, ఎడ్యుకేషన్ అండ్ కమ్యూనికేషన్ మేనేజ్‌మెంట్.

సీట్ల వివరాలు: పీజీ ప్రోగ్రామ్‌లో 53 సీట్లు ఉన్నాయి. కమ్యూనిటీ సైన్స్, అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ విభాగాలకు ఒక్కోదానిలో రొటేషనల్ బేసిస్ మీద 6 సీట్లు నిర్దేశించారు. అగ్రికల్చర్ విభాగానికి 41 సీట్లు కేటాయించారు.

- పీహెచ్‌డీ ప్రోగ్రామ్‌లో 14 సీట్లు ఉన్నాయి. కమ్యూనిటీ సైన్స్, అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ విభాగాలకు ఒక్కో దానిలో రొటేషనల్ బేసిస్ మీద ఒక సీటు నిర్దేశించారు. అగ్రికల్చర్ విభాగానికి 12 సీట్లు కేటాయించారు.
- **దరఖాస్తుకు చివరి తేదీ:** సెప్టెంబరు 30
- **వెబ్‌సైట్:** www.angrau.ac.in

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో పీహెచ్‌డీ ప్రోగ్రామ్‌లు

హైదరాబాద్‌లోని యూనిర్సిటీ ఆఫ్ హైదరాబాద్(యూఓహెచ్) 2024-25 విద్యా సంవత్సరానికిగాను వివిధ పీహెచ్‌డీ ప్రోగ్రామ్‌లలో ప్రవేశానికి గడువు తేదీని పొడిగించింది. మొత్తం 22 పీహెచ్‌డీ ప్రోగ్రామ్‌లు ఉన్నాయి. ఆల్ ఇండియా ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్, ఇంటర్వ్యూ ద్వారా సీట్లను భర్తీ చేస్తారు. హైదరాబాద్, భువనేశ్వర్, కొచ్చి, పట్నా, ఢిల్లీ, గువాహటి, కోల్‌కతాల్లో ప్రవేశ పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు.

స్పెషలైజేషన్లు - సీట్లు

- ఇంగ్లీష్-6, తెలుగు-19, ఉర్దూ-3, అప్లయిడ్ లింగ్విస్టిక్స్-8, హిస్టరీ-8, పొలిటికల్ సైన్స్-10, సోషియాలజీ-20, ఆంత్రోపాలజీ-9, ఎడ్యుకేషన్-2, రీజనల్ స్టడీస్-5, ఇండియన్ డయాస్పొరా-2, సోషల్ ఎక్స్‌క్లూజన్ అండ్ ఇన్‌క్లూజివ్ పాలసీ-4, జెండర్ స్టడీస్-5, ఎకనామిక్స్-28, డ్యాన్స్-3, ఆర్ట్ హిస్టరీ అండ్ విజువల్ స్టడీస్-1, కమ్యూనికేషన్-3, ట్రాన్స్‌లేషన్ స్టడీస్-4, ఇంగ్లీష్ లాంగ్వేజ్ స్టడీస్-8, హెల్త్ సైన్సెస్: ఆప్టోమెట్రి-2, మెటీరియల్స్ ఇంజనీరింగ్-16, నానో సైన్స్ అండ్ టెక్నాలజీ-4.
- ఇంతకు ముందు(నోటిఫికేషన్ తేదీ 2024 జూన్ 3) దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు మరల దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదు.


అర్హత: కనీసం 55 శాతం మార్కులతో సంబంధిత మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.

ముఖ్య సమాచారం

- **దరఖాస్తు ఫీజు:** జనరల్ అభ్యర్థులకు రూ.600. ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులు రూ.550; ఓబీసీ-ఎన్‌సీఎల్ రూ.400; ఎస్సీ/ఎస్టీ/పీడబ్ల్యూడీ(పీహెచ్) అభ్యర్థులకు రూ.275.
- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** సెప్టెంబరు 20
- **హాల్ టిక్కెట్స్ డౌన్‌లోడ్:** అక్టోబరు 10
- **ప్రవేశ పరీక్ష తేదీలు:** అక్టోబరు 19, 20
- **ఇంటర్వ్యూకు ఎంపికైన అభ్యర్థుల జాబితా విడుదల:** నవంబరు 18
- **ఇంటర్వ్యూలు :** నవంబరు 18 నుంచి 21 వరకు
- **ఎంపికైన అభ్యర్థుల జాబితా విడుదల:** డిసెంబరు 2
- **అడ్మిషన్ కౌన్సిలింగ్ తేదీలు:** డిసెంబరు 10, 11
- **తరగతులు ప్రారంభం:** 2025 జనవరి 1
- **వెబ్‌సైట్:** http://acad.uohyd.ac.in/

నవ్య | చిత్రజ్యోతి

బీస్ట్ మోడ్ ఆన్



బుచ్చిబాబు సానా దర్శకత్వంలో రామ్‌చరణ్ ఓ చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతోన్న ఈ చిత్రానికి 'ఆర్‌సి16' అనేది వర్కింగ్ టైటిల్. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్‌లో ఉందీ చిత్రం. జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. తాజాగా, రామ్‌చరణ్ ఓ ఫొటోను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసి ఈ సినిమాపై అంచనాలను రెట్టింపు చేశారు. "బీస్ట్ మోడ్ ఆన్. ఆర్‌సీ 16 లోడింగ్" అని పేర్కొన్నారు.

ఓనమ్ పర్వదినం సందర్భంగా 'కూలీ' సినిమా సెట్స్‌లో సూపర్‌స్టార్ రజనీకాంత్ స్టెప్పులేశారు. ఆయన నటిస్తున్న 'వేట్టయాన్' సినిమాలోని 'మానసిలాయో' పాటకు స్టెప్పులేసి ఆయన చిత్రబృందంలో జోష్ తెచ్చారు. ఈ సినిమాలోని కీలక సన్నివేశాల చిత్రీకరణ వైజాగ్‌లో జరుగుతున్న సంగతి తెలిసిందే.












వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయనిధికి హీరో సాయిదుర్గ తేజ్ విరాళంగా ప్రకటించిన రూ. పది లక్షలు, హీరో విష్వక్‌సేన్ రూ పది లక్షలు, నిర్మాత సూర్యదేవర నాగవంశీ రూ. 25 లక్షలు, హాస్యనటుడు ఆలీ దంపతులు రూ. 3లక్షల చెక్కులను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంతరెడ్డికి అందజేశారు.

తిన్నడి స్నేహితుడు



విష్ణు మంచు నటిస్తున్న 'కన్నప్ప' నుంచి ప్రతి సోమవారం వస్తున్న అప్‌డేట్లు సినిమా మీద అంచనాలు పెంచుతున్నాయి. ఈ సోమవారం తిన్నడికి విధేయుడు, స్నేహితుడు అయిన టిక్కీని పరిచయం చేశారు. టిక్కీ మరెవరో కాదు.. విష్ణు స్వారీ చేసే గుర్రం. టిక్కీతో ఉన్న విష్ణు పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో విష్ణు లుక్ ఆకట్టుకుంటోంది. డాక్టర్ మోహన్‌బాబు ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న 'కన్నప్ప' చిత్రానికి ముఖేశ్‌కుమార్ సింగ్ దర్శకుడు. డిసెంబర్‌లో ఈ భారీ చిత్రం విడుదల కానుంది.

నువ్వే నా సూర్యుడు.. చంద్రుడు



నటుడు సిద్ధార్థ్, నటి అదితీరావు హైదరీ సోమవారం వివాహబంధంలోకి అడుగుపెట్టారు. దీనికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు అదితి. 'నువ్వే నా సూర్యుడు.. చంద్రుడు.. నువ్వే నా తారాలోకం. మిసెస్ అండ్ మిస్టర్ అదు సిద్ధు' అనే క్యాప్షన్‌ను ఆమె జత చేశారు. వీరి పెళ్లి ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. వనపర్తి జిల్లా శ్రీరంగాపూర్‌లోని వీరి వివాహం జరిగిందని అంటున్నారు కానీ అక్కడి ఆలయంలో మాత్రం ఆ ఛాయలేవీ కనిపించలేదు. అక్కడ ఏ వివాహం కూడా జరగలేదని ఆలయ పూజారులు తెలియజేస్తున్నారు. మరెక్కడైనా ఆ వివాహం జరిగిందేమోననే భావన వ్యక్తమవుతోంది. అదితీ రావు హైదరీ వనపర్తి సంస్థానాధీశుల్లో చివరి రాజుగా ఉన్న రామేశ్వర్‌రావు మనుమరాలు, ఆయన కూతురు విద్యారావు సంతానం అదితి. సిద్ధార్థ్, అదితి ఇద్దరికీ ఇది రెండో వివాహం. సిద్ధార్థ్ తన చిన్ననాటి స్నేహితురాలు మేఘనను 2003లో ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. ఆ తర్వాత 2007లో ఇద్దరి మధ్యలో వచ్చిన విభేదాల కారణంగా విడాకులు తీసుకున్నారు. అదితి 2002లో సత్యదీప్ మిశ్రాను పెళ్లి చేసుకొని 2012లో విడిపోయారు.

- ఆంధ్రజ్యోతి, శ్రీరంగాపూర్

బాలీవుడ్‌లో హీరోలు.. దక్షిణాదిలో విలన్లు

తెలుగు సినిమాల్లో ప్రతినాయక పాత్రలకు పరభాషా విలన్లను ఎంచుకోవటం మేకర్స్‌కు ఎప్పట్నుంచో ఉన్న ఆనవాయితీ. అయితే ఆ పరభాషా విలన్ల స్థానంలో ఇప్పుడు ఒకే ఇండస్ట్రీకి చెందిన నటులు ఎక్కువగా కనిపిస్తున్నారు. బాలీవుడ్‌లో హీరోలుగా ఉన్న ఎంతో మంది నటులు ఇప్పుడు దక్షిణాది సినిమాల్లో విలన్లుగా ఎంట్రీ ఇస్తున్నారు. అలా దక్షిణాదిలో విలన్లుగా మారిన వారెవరో ఓ లుక్కేద్దాం.







సైఫ్ అలీఖాన్


బాలీవుడ్‌లో మంచి హిట్ ట్రాక్ ఉన్న కథానాయకుల్లో సైఫ్ అలీఖాన్ ఒకరు. లవర్ బాయ్ నుంచి యాక్షన్ రోల్స్ వరకు ఎన్నో పాత్రల్లో నటించి మెప్పించిన ఆయన.. ప్రస్తుతం ప్రతినాయకుడిగా మారారు. ఇప్పటికే ఓం రౌత్ దర్శకత్వంలో ప్రభాస్ నటించిన పౌరాణిక చిత్రం 'ఆదిపురుష్' చిత్రంలో రావణుడి పాత్రను పోషించారు సైఫ్. ఇప్పుడు కొరటాల శివ దర్శకత్వంలో ఎన్టీఆర్ నటిస్తున్న 'దేవర'లో 'భైర' పాత్రలో నటిస్తున్నారు. ఇటీవలే విడుదలైన 'భైర' గ్లింప్స్, ట్రైలర్‌తో సినిమాలో ఆయన పాత్ర ఎంత క్రూరంగా ఉంటుందో సినీ ప్రియులకు మేకర్స్ హింటిచ్చారు.

ఇమ్రాన్ హష్మీ

బాలీవుడ్‌లోనే మోస్ట్ రొమాంటిక్ హీరోల్లో ఇమ్రాన్ హష్మీ ఒకరు. సీరియల్ కిస్సర్‌గా పేరు తెచ్చుకున్న ఆయన.. ఇప్పుడు ప్రతినాయకుడి పాత్రలకు సిద్ధమయ్యారు. సుజీత్ దర్శకత్వంలో పవన్‌కల్యాణ్ నటిస్తున్న 'దే కాల్ హిమ్ ఓ.జీ' (ఒరిజినల్ గ్యాంగ్‌స్టర్)లో ఆయన ఓమి భాయ్ అనే పాత్రలో కనిపిస్తున్నారు. ఇమ్రాన్ బర్త్‌డే సందర్భంగా రిలీజైన పోస్టర్‌లో ఆయన పాత్ర ఎంతో పవర్‌ఫుల్‌గా ఉండబోతోందని అర్థమవుతోంది.

సంజయ్ దత్

దక్షిణాదికి బాలీవుడ్ నటుడు సంజయ్‌దత్ హీరోగానూ.. విలన్‌గానూ ఇప్పటికే సుపరిచితం. ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో యష్ హీరోగా నటించిన 'కేజీఎఫ్' సిరీస్‌లో 'అధీరా' పాత్రలో కరడుగట్టిన విలన్‌గా ఆయన కనిపించారు. గతేడాది లోకేశ్ కనగరాజ్, తమిళ నటుడు విజయ్ కలయికలో వచ్చిన 'లియో'లోను ఆయన పోషించిన పాత్ర ప్రతినాయక ఛాయలున్నదే. ఈ మధ్యే రామ్ హీరోగా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో తెరకెక్కిన 'డబుల్ ఇస్మార్ట్' చిత్రంలోనూ 'బిగ్ బుల్'గా ఆయన అదరగొట్టారు. ప్రస్తుతం మారుతి దర్శకత్వంలో ప్రభాస్ నటిస్తున్న హారర్ కామెడీ 'రాజా సాబ్'లోనూ ఆయన నటిస్తున్నారు. ఇందులో ప్రభాస్ జీవితాన్ని మలుపు తిప్పే ఘోస్ట్ పాత్రలో ఆయన కనిపించనున్నారని టాక్. అయితే ఇది పాజిటివా, నెగెటివా అన్నది ప్రస్తుతానికి సస్పెన్స్. ఇక ఇప్పటికే వివేక్ ఒబెరాయ్ 'వినయ విధేయ రామ', 'వివేకం' 'లూసీఫర్'లో.. అర్జున్ రామ్‌పాల్ 'భగవంత్ కేసరి'లో.. అక్షయ్‌కుమార్ '2.0' చిత్రాలలో విలన్ పాత్రలు పోషించిన సంగతి తెలిసిందే.





బాబీ డియోల్

ప్రతినాయకుడి అవతారమెత్తిన మరో బాలీవుడ్ కథానాయకుడు బాబీ డియోల్. ఇప్పటికే 'యానిమల్' సినిమాలో రణ్‌బీర్‌తో తలపడ్డారు ఆయన. 'యానిమల్'లో కనిపించింది కాసేపు అయినా.. తన నటనతో ప్రేక్షకులకు విలన్ అంటే వీడేరా అనే ఫీల్‌ను కలిగించారు బాబీ. అయన ప్రస్తుతం దక్షిణాదిలో విలన్‌గా వరుస అవకాశాలను సొంతం చేసుకున్నారు. తమిళ నటుడు సూర్య నటిస్తున్న 'కంగువ'లో భీకరమైన పోరాట యోధుడిగా అయన కనిపించనున్నారు. అలాగే, కే.ఎస్.రవీంద్ర దర్శకత్వంలో బాలకృష్ణ హీరోగా నటిస్తున్న 'ఎన్‌బీకే109' చిత్రంలోనూ ప్రతినాయకుడిగా కనిపించనున్నారు. పవన్‌కల్యాణ్ నటిస్తున్న హిస్టారికల్ యాక్షన్ డ్రామా 'హరిహర వీరమల్లు'లోనూ బాబీడియోల్ ప్రతినాయకుడిగా నటిస్తున్నారు. ఇందులో ఆయన మొఘల్ ఎంపెరర్ ఔరంగజేబ్ పాత్రను పోషించడం విశేషం. అలాగే విజయ్ నటిస్తున్న నూతన చిత్రంలోనూ ఆయన ప్రతినాయకుడి పాత్రను పోషించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని తెలిసింది. హెచ్.వినోద్ దర్శకత్వంలో తెరకెక్కనున్న ఈ సినిమా వర్కింగ్ టైటిల్ 'విజయ్ 69'.

ఇన్ ప్రోగ్రెస్

జైలుకి వెళ్లిన గొర్రె



సుహాస్ హీరోగా నటించిన యూనిక్ ఎంటర్‌టైనర్ 'గొర్రె పురాణం' ఈ నెల 20న విడుదల కానుంది. పురాణం బాబీ దర్శకత్వంలో ప్రవీణ్‌రెడ్డి నిర్మించారు. ఈ సినిమా ట్రైలర్‌ను విడుదల చేశారు. 'నా పేరు రామ్.. అలియాస్ యేసు. గొర్రె జైల్లో ఉండడం ఏందీ.. ఆడికెల్లి తప్పించుకోవడం ఏంది? ఇదంతా మీకు వింతగా ఉంది కదూ' అనే వాయిస్ ఓవర్‌తో ట్రైలర్ మొదలైంది. ఒక గొర్రె ఓ గ్రామంలో రెండు మతాల మధ్య చిచ్చు పెట్టిన నేపథ్యాన్ని చాలా ఆసక్తికరంగా ప్రజెంట్ చేశారు. పోసాని కృష్ణమురళి, రఘు కీలక పాత్రలు పోషించారు.

మహిళల రక్షణ కోసం



ప్రవీణ్ కె.వి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'మహీష'. యషిక, పృధ్వీరాజ్, వైష్ణవి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఆదివారం ఈ సినిమా టీజర్‌ను దర్శకుడు కొండా విజయ్‌కుమార్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "టీజర్ బాగుంది. మహిళల రక్షణ కోసం చేసిన చిత్రమిది" అని చెప్పారు. "ధర్మాన్ని ఎలా కాపాడాలో ఇందులో చూపిస్తున్నాం. ప్రేక్షకులకు కావాల్సిన అన్ని ఎలిమెంట్స్ ఇందులో ఉన్నాయి" దర్శకుడు, హీరో ప్రవీణ్ కె.వి అన్నారు.

ఫ్యామిలీ ఆడియన్స్‌కు నచ్చేలా..



చంద్రహాస్ హీరోగా నటిస్తున్న 'రామ్‌నగర్ బన్నీ' చిత్రం టీజర్‌ను సోమవారం విడుదల చేశారు. ఈ సినిమాలో విస్మయశ్రీ, రిచా జోషి, అంబికా వాణి, రీతూ మంత్ర హీరోయిన్లు. శ్రీనివాస్ మహత్ దర్శకుడు. అక్టోబర్ నాలుగున సినిమాను విడుదల చేస్తున్నట్లు నిర్మాతలు మలయజ ప్రభాకర్, పొడకండ ప్రభాకర్ చెప్పారు. ఈ సినిమా కోసం చంద్రహాస్ బాగా కష్టపడ్డాడనీ, అతనికి మంచి పేరు తెచ్చే సినిమా అవుతుందని దర్శకుడు శ్రీనివాస్ మహత్ చెప్పారు. అన్ని ఎలిమెంట్స్‌తో ప్రేక్షకులందరికీ నచ్చేలా చిత్రం ఉంటుందని తెలిపారు. ఫ్యామిలీ ఆడియన్స్‌ను దృష్టిలో పెట్టుకుని చిత్రకథ ఎన్నుకున్నామనీ, తన కుమారుడి మొదటి సినిమాను సకుటుంబంగా ప్రేక్షకులు చూడాలనుకున్నామనీ ప్రభాకర్ చెప్పారు మరో రెండు సినిమాలు ఉన్నా మొదట 'రామ్‌నగర్ బన్నీ'నే విడుదల చేస్తున్నామని తెలిపారు.

సండే గర్ల్ ఫ్రెండ్



కామ్నా శర్మ, సుమన్, అలీ ప్రధాన పాత్రలు పోషించే 'సండే గర్ల్ ఫ్రెండ్' షూటింగ్ సోమవారం ప్రారంభమైంది. హీరోయిన్ కామ్నాపై చిత్రీకరించిన ముహూర్తపు షాట్‌కు నటి ఇంద్రజ కెమెరా స్విచ్ ఆన్ చేయగా, అలీ తొలి క్లాప్ ఇచ్చారు. సుమన్ స్క్రిప్ట్ అందజేశారు. లవ్, మ్యూజికల్ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా ఉంటుందని దర్శకుడు గడ్డం వెంకటరమణారెడ్డి చెప్పారు. పాటల రికార్డింగ్ పూర్తయిందనీ, త్వరలోనే రెగ్యులర్ షూటింగ్ మొదలు పెడతామనీ ఆయన తెలిపారు.

సైకలాజికల్ థ్రిల్లర్



ప్రిన్స్, నరేశ్ అగస్త్య హీరోలుగా నటించిన 'కలి' చిత్రం అక్టోబర్ 4న విడుదల కానుంది. జర్నలిస్టు రాఘవేంద్రరెడ్డి సమర్పణలో రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రానికి శివ శేషు దర్శకుడు. కలి పాత్ర చుట్టూ అల్లుకున్న కథ ఇదనీ, ఈ సైకలాజికల్ థ్రిల్లర్ ప్రేక్షకులకు సరికొత్త అనుభూతి కలిగిస్తుందనీ దర్శకుడు చెప్పారు. లీలా గౌతమ్ వర్మ ఈ సినిమాకు నిర్మాత. నేహా కృష్ణన్, గౌతంరాజు, గుండు సుదర్శన్, మణిచందన, మధుమణి ఇతర ముఖ్య తారాగణం.

ఎద్దుల బండలాగుడు పోటీలు ప్రారంభం

ప్రత్తిపాడు, సెప్టెంబరు 16: జాతీయ స్థాయి ఎద్దుల బండలాగుడు పోటీలు ప్రత్తిపాడులో సోమవారం ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సోదరుడు పెమ్మసాని రవితో కలిసి ప్రారంభించారు. టీడీపీ ప్రత్తిపాడు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పోటీలకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి ఎద్దుల జతలు పోటీలో నిలిచాయి. వివిధ ప్రాంతాల నుంచి వందలాది మంది ఈ పోటీలను తిలకించేందుకు తరలివచ్చారు. పాలపళ్ల విభాగంతో ప్రారంభమైన పోటీల్లో తొలిగా పాల్గొన్న ఎద్దుల జత యజమానులకు జ్ఞాపికను అందజేశారు. అనంతరం తలపాగా చుట్టి, చెర్నాకోల చేతపట్టి ఎద్దులను నాయకులు అదిలించారు. అనంతరం పాలపళ్ల విభాగంలో పోటీలు రసవత్తరంగా సాగాయి. ఈ సందర్భంగా జరిగిన ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ ప్రత్తిపాడులో జాతీయ స్థాయిలో ఎద్దుల బండలాగుడు పోటీలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. రైతులు ఎంతో వ్యయ ప్రయాసలతో ఎద్దులను పోషిస్తున్నారన్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కొర్రపాటి నాగేశ్వరరావు, టీడీపీ నాయకులు గింజుపల్లి వెంకటేశ్వరరావు, రావిపాటి సాయి, ఉగ్గిరాల సీతారామయ్య, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గింజుపల్లి శివరామప్రసాద్, కాకాని సురేష్, చిన్నం శ్రీకాంత్, మర్రి వెంకటశివ, కుర్రి సుబ్బారెడ్డి, కల్లూరి శ్రీనివాసరావు, నూతలపాటి త్రిలోక్ తదితరులు పాల్గొన్నారు.



కేంద్ర మంత్రి పెమ్మసాని సోదరుడు రవితో కలిసి రిబ్బన్ కట్ చేస్తున్న ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు

మల్లేశ్వర స్వామిని దర్శించుకున్న కమిషనర్



కమిషనర్ సత్యనారాయణకు స్వామి వారి చిత్రపటాన్ని అందజేస్తున్న వరప్రసాదరావు

పెదకాకాని, సెప్టెంబరు 16: పెదకాకాని మల్లేశ్వర స్వామి దేవస్థానాన్ని రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ ఎస్.సత్యనారాయణ సోమవారం సందర్శించారు. ఆలయ మర్యాదలతో అధికారులు, అర్చకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఆలయంలో ప్రదక్షిణ నిర్వహించి మల్లేశ్వర స్వామికి అభిషేకాలు నిర్వహించారు, భ్రమరాంబ అమ్మవారికి కుంకుమ పూజ జరిపించారు. అనంతరం ఆలయంలోని పలు ప్రాంతాలను ఆయన పరిశీలించారు. రాహు కేతు మండపము, అన్నప్రసాద భవనం, పొంగలి భవనంను పరిశీలించారు. ఆలయ ఈవో శ్రీరామ వరప్రసాదరావు, ఆలయ సిబ్బంది, అర్చకులు పాల్గొన్నారు.

పులిచింతల సమాచారం

అచ్చంపేట, సెప్టెంబరు 16: పులిచింతల ప్రాజెక్టులో సోమవారం 42.16 టీఎంసీల నీటి నిల్వ ఉన్నట్టు పులిచింతల ప్రాజెక్టు ఏఈ రాజు తెలిపారు. ఎగువ నుంచి 36,783 క్యూసెక్కుల నీరు ప్రాజెక్టుకు చేరుతుందన్నారు. ప్రాజెక్టు వద్ద 51,042 క్యూసెక్కుల నీరు దిగువ కృష్ణకు విడుదల చేస్తున్నారు. దీనిలో పవర్ జనరేషన్ ద్వారా 16 వేల క్యూసెక్కుల నీరు రెండు గేట్ల ద్వారా దిగువకు విడుదల అవుతుంది.

సీఐలపై వేటుకు రంగం సిద్ధం

- చట్టాన్ని, నిబంధనలను తుంగలో తొక్కి ఇష్టారాజ్యంగా వ్యవహరించిన సీఐలు
- వైసీపీ హయాంలో చేసిన అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి

గుంటూరు, సెప్టెంబరు 16: చట్టాన్ని కాపాడి బాధితులకు న్యాయం చేయాల్సిన పోలీసులు చట్ట విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పోలీస్ స్టేషన్లను వైసీపీ పంచాయతీ కార్యాలయాలుగా మార్చి అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారు. బాధితులపైనే తప్పుడు కేసులు బనాయించడం, వేధింపులకు పాల్పడటం వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారు. ఈ క్రమంలో అప్పట్లో చట్టవిరుద్ధంగా వ్యవహరించిన పలువురు సీఐల వ్యవహారం ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తుంది. ఈ క్రమంలో వారిపై వేటుకు రంగం సిద్ధమైంది. గత ప్రభుత్వ హయాంలో పట్టాభిపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ ప్రముఖ జ్యువెలరీ షాపులో అందులో పని చేసే వ్యక్తే బంగారం చోరీ చేశాడు. దుకాణం యజమాని ఫిర్యాదు మేరకు పట్టాభిపురం పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్ట్ చేశారు. అయితే నిందితుడి వద్ద స్వాధీనం చేసుకున్న బంగారంలో కొంత అప్పటి సీఐ విజయ్ చంద్ర నొక్కేశారు. చోరీ జరిగిన బంగారానికి, రికవరీ బంగారానికి వ్యత్యాసం ఉండడంతో దుకాణ యజమానులు పోలీసులు ఉన్నతాధికారులను ఆశ్రయించారు. దీనిపై ఎస్పీ సతీష్ కుమార్ విచారణకు ఆదేశించగా బంగారం నొక్కేసినట్లు, అంతేగాక చోరీ బంగారం కొనుగోలు చేసిన వ్యక్తి నుంచి డబ్బు కూడా గుంజినట్లు తేలింది. విచారణ అధికారి ఇచ్చిన నివేదిక ఆధారంగా అప్పటి పట్టాభిపురం సీఐ విజయచంద్రపై ఐజి సర్వ శ్రేష్టత్రిపాఠి సస్పెండ్ చేశారు. ఇదిలా ఉంటే ఇప్పటికే తెనాలిలో ఓ యువతి ఫొటోలను మార్ఫింగ్ చేసి బ్లాక్ మెయిల్ చేసిన కేసులో ఇద్దరు నిందితులను తప్పించారనే ఆరోపణలపై తెనాలి టూ టౌన్ సీఐ సుధాకర్ సస్పెండ్ చేసిన విషయం విదితమే.

సీఐపై నేడో, రేపో వేటు

గత ప్రభుత్వంలో వైసీపీ నేతల అండదండలతో చెలరేగిన సీఐ వెంకటేశ్వరరెడ్డి ప్రభుత్వం మారిన తర్వాత కూడా తన వైఖరి మార్చుకోలేదు. గత ఎన్నికల సమయంలో అరండల్ పేట సీఐగా విధులు నిర్వహించిన వెంకటేశ్వరరెడ్డిపై అప్పట్లో ఓ కేసు విషయంలో అభియోగాలు వచ్చాయి. ఎన్నికల అనంతరం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయన్ను వీఆర్‌కు పంపారు. వీఆర్‌లో ఉన్న వెంకటేశ్వరరెడ్డి ఆ తర్వాత మెడికల్ లీవ్ తీసుకున్నారు. మెడికల్ లీవ్‌లో ఉన్న అధికారి నిబంధనల మేరకు జిల్లా కేంద్రం దాటి వెళ్లకూడదు. అటువంటిది ఇటీవల జరిగిన దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతికి ఆయన హాజరు కావడం పోలీస్ శాఖలో చర్చనీయాంశంగా మారింది. వెంకటేశ్వరరెడ్డిని కూడా నేడో, రేపో సస్పెండ్ చేసే అవకాశాలు ఉన్నట్లు తెలిసింది. జిల్లా జైల్లో ఉన్న బాపట్ల మాజీ ఎంపీ నందిగం సురేష్‌ను పరామర్శించేందుకు ఇటీవల జగన్ వచ్చారు. ఆ కార్యక్రమం ముగిసిన తర్వాత జైలు బయట జైలు వార్డెన్ తన కూతురుతో కలిసి జగన్‌తో సెల్ఫీ దిగడం, ఆటోగ్రాఫ్ తీసుకోవడం కలకలం రేపింది. అయితే ఆమెకు ఇప్పటికే మెమో జారీ చేశారు. జైలు వార్డెన్ ఫొటో దిగడం సర్వీసు నిబంధనలకు విరుద్ధం. త్వరలో ఆమెను సస్పెండ్ చేయనున్నారు.

బాధితులపైనే హత్య కేసు..

వైసీపీ ప్రభుత్వంలో అప్పటి ఓ మంత్రి ఆదేశాల నేపథ్యంలో నల్లపాడు పోలీస్ స్టేషన్‌లో తమ కుమార్తె అదృశ్యమైంది అంటూ ఫిర్యాదు చేసిన తల్లిదండ్రులపైనే ఏకంగా పోలీసులు హత్య కేసు నమోదు చేశారు. హత్యకు గురి కానప్పటికీ పోలీసులు హత్య కేసు నమోదు చేయడం సంచలనం సృష్టించింది. ఆ కేసులో పోలీసులు వ్యవహరించిన తీరును కోర్టు సైతం తీవ్రంగా ఆక్షేపించింది. చివరకు కేసులో బాధిత యువతి భర్త అత్తింటి వారి నిర్లక్ష్యంతో ప్రసవ సమయంలో కన్ను మూసింది. మొదట నుంచి పోలీసులు నిందితులకు అనుకూలంగా వ్యవహరించడం వల్లే చివరకు తమ కుమార్తె ప్రాణాలు కోల్పోయిందని బాధ్యత తల్లిదండ్రులు దీనిపై న్యాయ పోరాటం చేస్తూనే ఉన్నారు. అప్పటి నల్లపాడు సీఐ బత్తుల శ్రీనివాసరావుపై చర్యలు తీసుకోవాలంటూ పోలీసు అధికారులను, ప్రజాప్రతినిధులను కలిశారు. కొద్దిరోజుల క్రితం హోంమంత్రి అనితను కూడా కలిసి ఫిర్యాదు చేశారు. ఆమె తీవ్రంగా పరిగణించి విచారణకు ఆదేశించారు. దీనిపై విచారణ జరిపిన అప్పటి సీసీఎస్ అదనపు ఎస్పీ శ్రీనివాసరావు నివేదికను రేంజ్ ఐజికి అందజేసినట్లు సమాచారం. ఈ కేసులో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన సీఐ బత్తుల శ్రీనివాసరావు, ఎస్ఐ జేత్య నాయక్, అప్పటి డీఎస్పీ జెస్సీ ప్రశాంతిపై క్రమశిక్షణ చర్యలు తప్పవని తెలుస్తోంది.

పదవులకు వన్నె తెచ్చిన కోడెల



సీనియర్ న్యాయవాది పోసాని వెంకటేశ్వర్లు సన్మానిస్తున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

సత్తెనపల్లి, సెప్టెంబరు 16: గుంటూరు జిల్లా రాజకీయాల్లో డాక్టర్ కోడెల శివప్రసాదరావు చెరగని ముద్ర వేసుకున్నారని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. కన్నా లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో సోమవారం డాక్టర్ కోడెల శివప్రసాదరరావు 5వ వర్ధంతిని రామోజీరావు ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్లమెంటరీ ప్రజాస్వామ్యం, రాజకీయ పార్టీలు అనే అంశం పై సీనియర్ న్యాయవాది పోసాని వెంకటేశ్వర్లు అధ్యక్షతన సభ జరిగింది. సభలో పాల్గొన్న ఎమ్మెల్యే కన్నా మాట్లాడుతూ డాక్టర్ కోడెల శివప్రసాదరావు నిత్యం ప్రజల గురించి ఆలోచించిన నేత అన్నారు. అభివృద్ధి అంటే పట్టుదలతో ముందుకు వెళ్లిన నేత కోడెల అని, ఏ పదవి నిర్వహించినా ఆ పదవికి వన్నె తెచ్చారన్నారు. నరసరావుపేట, సత్తెనపల్లి నియోజకవర్గాల్లో అభివృద్ధే లక్ష్యంగా పని చేసి ప్రజా నాయకుడిగా పేరు తెచ్చుకున్న నేత కోడెల అన్నారు. జగన్ పరిపాలన ఒక నియంత పరిపాలనను తలపించిందన్నారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని జగన్ అవమాన పరుస్తూ రాజకీయ పార్టీలను కేసులతో ఇబ్బంది పెట్టారన్నారు. భయం గుప్పెట్లో రాష్ట్ర పాలన చేసిన వ్యక్తి జగన్ అన్నారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి పాలన వద్దని జగన్‌ను ప్రజలు ఇంటికి పంపారన్నారు. ప్రజాపాలనే లక్ష్యంగా ముందుకు వెళ్తున్న ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వంలో కోడెల ఐదో వర్ధంతిని జరుపుకోవటం అభినందనీయమన్నారు. కోడెల వర్ధంతి కమిటీ కన్వీనర్ పోసాని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ డాక్టర్‌గా, రాజకీయ వేత్తగా కోడెల రాణించారన్నారు. డాక్టర్ కోడెల శివరామ్ మాట్లాడుతూ కన్నా లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో కోడెల వర్ధంతిని జరపటం అభినందనీయమన్నారు. సీనియర్ ప్రొఫెసర్ డీపీ సుబ్రహ్మణ్యంకు డాక్టర్ కోడెల శివప్రసాదరావు ప్రతిభా అవార్డును కన్నా లక్ష్మీనారాయణ, పోసాని వెంకటేశ్వర్లు, డాక్టర్ కోడెల శివరామ్ అందించి దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. సీనియర్ న్యాయవాది పోసాని వెంకటేశ్వర్లును కూడా ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందించారు. ముందుగా డాక్టర్ కోడెల శివప్రసాదరావు, ఎన్టీఆర్ విగ్రహాలకు, రామోజీరావు చిత్రపటానికి కన్నా, టీడీపీ నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

జాతీయ విపత్తుగా గుర్తించాలి

- అఖిల భారత పంచాయతీ పరిషత్ జాతీయ అధ్యక్షుడు అశోక్ జోడన్
- సహాయ చర్యల్లో చంద్రబాబు పని తీరు ఆదర్శమంటూ కితాబు



మాట్లాడుతున్న అశోక్ జోడన్, పక్కన జాస్తి వీరాంజనేయులు

గుంటూరు(తూర్పు), సెప్టెంబరు 16: ఇటీవల వరదలకు ఏపీకి అపార నష్టం జరిగిందనీ, ఈ ప్రమాదాన్ని జాతీయ విపత్తుగా కేంద్రం గుర్తించాలని అఖిల భారత పంచాయతీ పరిషత్(న్యూ ఢిల్లీ) జాతీయ అధ్యక్షుడు అశోక్ జోడన్ అన్నారు. కేంద్రం నుంచి మరిన్ని సహాయ చర్యలకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గుంటూరు, బ్రాడీపేట సర్పంచుల సంఘ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కృష్ణా జిల్లాలో పూర్తిగా పర్యటించి పరిహారంపై అంచనాకు వచ్చామని, సమస్యలను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకువచ్చి, రాష్ట్రానికి న్యాయం జరిగేలా చూస్తామని అన్నారు. కేంద్రం కల్పించుకుని నష్టపోయిన వారికి ఇందిరా నివాస్ యోజన, మహాత్మ గాంధీ గ్రామీణ పథకంతో లబ్ధి చేకూరేలా, ప్రతి ఎకరాకు రూ. 20 వేల నష్ట పరిహారం ఇవ్వాలన్నారు. బాధితులను ఆదుకోవడంతోపాటు, సాంకేతిక పరిజ్ఞానంను ఉపయోగించుకోవడంలో చంద్రబాబు నాయుడు చొరవ ఆదర్శనీయమన్నారు. సర్పంచుల గౌరవ వేతనాన్ని పెంచాలని కోరారు. సంఘ జాతీయ ఉపాధ్యక్షుడు జాస్తీ వీరాంజనేయులు మాట్లాడుతూ పూర్తిగా దెబ్బతిన్న రహదారులకు ప్రత్యేక నిధులు విడుదల చేయాలని ప్రధాని, ఇతర కేంద్ర మంత్రులకి లేఖలు రాయనున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో సర్పంచులు, స్థానిక సంస్థల ప్రతినిధులు ప్రమాదవశాత్తూ మరణిస్తే రూ.20 లక్షల వరకు బీమా ఇవ్వాలని కోరారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో సర్పంచులకు ఓటు హక్కు కల్పించాలని కోరారు. సర్పంచుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చిలకలపూడి పాపారావు, ఉపాధ్యక్షుడు షేక్ అల్లాబక్షు, నల్లపాటి లలిత కుమారి, పంచాయతీ పరిషత్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గోళ్ల మాల్యాద్రి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వెంకటాద్రినాయుడు వర్ధంతి

అమరావతి, సెప్టెంబరు 16: అమరావతిని రాజధానిగా చేసుకుని పరిపాలించిన రాజా వాసిరెడ్డి వెంకటాద్రినాయుడు 208వ వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక అమరేశ్వరాలయం సమీపంలోని వెంకటాద్రినాయుడు విగ్రహానికి అఖిల భారత పంచాయతీ పరిషత్ జాతీయ అధ్యక్షుడు అశోక్ జోడన్, ఉపాధ్యక్షుడు జాస్తీ వీరాంజనేయులు, సంయుక్త కార్యదర్శి జి.మాల్యాద్రినాయుడు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు. స్థానిక కేంద్ర పురావస్తు సంగ్రహాలయంలోని బౌద్ధ శిల్పాలను తిలకించారు.

అంటకాగిన అనుచరులదే రాజ్యం!

- నేటికీ కీలక స్థానాల్లో మాజీ ఉపకులపతి వర్గం
- వర్సిటీలో బదిలీలు చేపట్టాలని ఉద్యోగులు డిమాండ్

పెదకాకాని, సెప్టెంబరు 15: రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికీ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో మాత్రం వైసీపీ ప్రభుత్వంతో అంటకాగిన మాజీ ఉపకులపతి అనుచరుల వాసన పోలేదు. నేటికీ మాజీ ఉపకులపతి అనుచరులే కీలక స్థానాల్లో కొనసాగటం చూస్తే విశ్వవిద్యాలయంలో నూతన అధికారులు బాధ్యతలు చేపట్టినప్పటికీ మాజీ ఉపకులపతి హవా కొనసాగుతున్నట్లు కనిపిస్తుంది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వైసీపీ ప్రభుత్వంతో అంటకాగిన ఉపకులపతి రాజశేఖర్ ఈ ఏడాది జూలై ఒకటో తేదీన తన పదవికి రాజీనామా చేశారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం ఏఎన్యూ కంప్యూటర్ సైన్స్ ఆచార్యులు గంగాధరరావును విశ్వవిద్యాలయం తాత్కాలిక ఉపకులపతిగా నియమించింది. ఈయన బాధ్యతలు చేపట్టి నేటికీ నెల రోజులు గడిచినా అధ్యాపకేతర ఉద్యోగుల బదిలీలపై దృష్టి సారించకపోవడం తీవ్ర విమర్శలకు దారితీస్తుంది. ముఖ్యంగా వైసీపీ ప్రభుత్వంతో అంటకాగిన మాజీ ఉపకులపతి అనుచర ఉద్యోగులు ఉపకులపతి కార్యాలయం, పరీక్షా భవన్‌లో ఏసీఈ పదవితోపాటు ఇతర ఫోకల్ స్థానాలు, ఆయా పరీక్షల సమన్వయకర్తల విభాగాలతోపాటు పరిపాలన భవనంలోని అకౌంట్స్, ఎస్టాబ్లిష్మెంట్, అకడమిక్, లీగల్ సెల్, యూజీసీ తదితర విభాగాల్లో తిష్టవేసి ఇష్టారాజ్యంగా పెత్తనం చెలాయిస్తున్నారు. మాజీ ఉపకులపతి తన అనుచరవర్గం ఉద్యోగులకు కీలక స్థానాలతోపాటు ఫోకల్ పాయింట్లు కట్టబెట్టారు. ఆయా విభాగాల్లో పనిచేస్తున్న పలువురు ఉద్యోగులు మాజీ ఉపకులపతి అండదండలతో అందినకాడికి దోచుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి. పరీక్ష భవనలో డిగ్రీ విభాగాలకు సంబంధించిన ఓ కీలక అధికారి మాజీ ఉపకులపతితో అంటకాగి ఆయన చెప్పినట్లుగా తల ఊపారనే ఆరోపణలు వచ్చాయి. విశ్వవిద్యాలయం నిబంధనల ప్రకారం ఒకే స్థానంలో మూడేళ్లు పనిచేసిన ఉద్యోగులను బదిలీ చేయాలి. కానీ ప్రస్తుత తాత్కాలిక ఉపకులపతి గంగాధరరావు బదిలీలపై దృష్టి సారించకపోవడం ఉద్యోగులను తీవ్ర అసంతృప్తికి గురి చేస్తుంది. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికీ విశ్వవిద్యాలయంలో మాత్రం వైసీపీతో అంటకాగిన మాజీ ఉపకులపతి అనుచరులే నేటికీ కీలక స్థానాల్లో కొనసాగడం పట్ల పలువురు ఉద్యోగులు విమర్శలు గుప్పిస్తున్నారు. ఉద్యోగుల బదిలీలపై దృష్టి సారించని తాత్కాలిక ఉపకులపతి తీరు విశ్వవిద్యాలయం పాలనపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని పలువురు వాపోతున్నారు. దీనిపై మంత్రి నారా లోకేష్‌కు ఫిర్యాదు చేసేందుకు పలువురు ఉద్యోగులు సమాయత్తమవుతున్నట్లు సమాచారం.

2 క్రస్ట్‌గేట్ల ద్వారా నీటి విడుదల

మాచర్ల రూరల్, సెప్టెంబరు 16: నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ 2 క్రస్ట్ గేట్ల ద్వారా సోమవారం అధికారులు నీటిని విడుదల చేశారు. 2 గేట్లను 7 అడుగుల మేర ఎత్తి 22,366 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. కాగా నాగార్జునసాగర్ జలాశయం నీటిమట్టం 589.90 అడుగులు ఉంది. ఇది 311.74 టీఎంసీలకు సమానం. కుడి కాలువ ద్వారా 10,000 క్యూసెక్కులు, ఎడమ కాలువ ద్వారా 4613 క్యూసెక్కులు, ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా 22,366 క్యూసెక్కులు, 2 క్రస్ట్ గేట్ల ద్వారా 22,366 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బీసీ ద్వారా 1800 క్యూసెక్కులు, ఎల్ఎల్‌సీ ద్వారా 600 క్యూసెక్కులు, మొత్తం ఔట్‌ఫ్లో వాటర్‌గా 68,814 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నుంచి నాగార్జునసాగర్‌కు ఇన్‌ఫ్లో వాటర్‌గా 68,814 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది.

నరెడ్కో అమరావతి అధ్యక్షుడిగా గల్లా రామచంద్రరావు



నూతన అధ్యక్షుడు గల్లా రామచంద్రరావు



జనరల్ సెక్రెటరీ ఎస్.రాంబాబు

గుంటూరు, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి): నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్మెంట్ కౌన్సిల్ (నరెడ్కో) అమరావతి అధ్యక్షుడిగా శ్రీభ్రమర టౌన్‌షిప్ అధినేత గల్లా రామచంద్రరావును సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం సాయంత్రం విజయవాడలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో నరెడ్కో జనరల్ బాడీ సమావేశం జరిగింది ఈ సమావేశంలో కొత్త కమిటీని సభ్యులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గల్లా రామచంద్రరావుకు, కమిటీకి బోర్డు గౌరవ సభ్యులైన వీవీ నర్సయ్య, జి.పున్నారావు, కె. రామకోటేశ్వరరావు, వి.శ్రీనివాసరావు, రాజవరపు రవి, ఎంఎం కొండయ్య శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గల్లా రామచంద్రరావు మాట్లాడుతూ నరెడ్కో అమరావతి అధ్యక్షుడిగా తనని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నానన్నారు. రియల్ ఎస్టేట్ రంగంలో ప్రతి ఒక్కరికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని, ఎవరికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకొని భవిష్యత్తులో ఈ అసోసియేషన్ మరింత అభివృద్ధి చెందే విధంగా పనిచేస్తానన్నారు. రాజధాని అమరావతి ప్రాంతంలో అన్ని అనుమతులు ఉన్న అప్రూవుడ్ లేఅవుట్‌లు మాత్రమే చేయాలని, అటువంటి లేఔట్లను మాత్రమే నరెడ్కో ప్రోత్సహిస్తుందని గల్లా రామచంద్రరావు తెలిపారు. ముఖ్యంగా రాజధాని అమరావతి అభివృద్ధికి నరెడ్కో కొత్త కమిటీ శాయశక్తుల కృషి చేస్తుందని తెలిపారు. కొత్తగా ఎన్నికైన కమిటీకి అధ్యక్షుడిగా గల్లా రామచంద్రరావు, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్‌గా ఏ.సాంబశివరావు, జనరల్ సెక్రటరీగా ఎన్.రాంబాబు, కోశాధికారిగా మారం చంద్ర శేఖర్, ఉపాధ్యక్షులుగా పెద్ది సుబ్బారావు, ఎం.హనుమంతరావు, ఎం.రామకృష్ణ, పీవీకే చైతన్య, జాయింట్ సెక్రెటరీలుగా టి.దుర్గాప్రసాదరావు, జి.శివ నాగబాబు, అజీమతుల్లా, ఈసీ మెంబర్లుగా కేవీఎస్ రామాంజనేయులు, ఎం.సత్యనారాయణ, డి.రమేష్ కుమార్, కె.కృష్ణ, జి.కృష్ణ హేమంత్, డి.రమేష్ కుమార్ ఎన్నికయ్యారు.

సత్యా ఎలక్ట్రానిక్ గృహోపకరణాల షోరూం ప్రారంభం



సత్యా షోరూంను ప్రారంభిస్తున్న ఫాదర్ లూయిస్, ప్రొప్రయిటర్ జయరాజ్, డీజీఎం సురేష్

గుంటూరు, సెప్టెంబరు 16: అమరావతి రోడ్డు గోరంట్లలో సత్యా ఎలక్ట్రానిక్ గృహోపకరణాల సత్యా ఏజెన్సీస్ 33వ షోరూం ప్రారంభోత్సవం సోమవారం అట్టహాసంగా జరిగింది. ఫాదర్ లూయిస్, ప్రొప్రయిటర్ జయరాజ్, డీజీఎమ్ ఎ.సురేష్, షోరూమ్ మేనేజర్ సురేంద్ర లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యమైన, నమ్మకమైన ఎలక్ట్రానిక్ గృహోపకరణాలను అందించే సత్యా సంస్థ గోరంట్ల పరిసర ప్రాంత ప్రజలకు చేరువలోకి వచ్చిందన్నారు. అందరికీ అన్ని రకాల వస్తువులు అందుబాటు ధరల్లో లభిస్తాయన్నారు. ఏసీలు, ఫ్రిజ్‌లు, ఎల్ఈడీ టీవీలతోపాటు ఇతర ఎలక్ట్రానిక్ గృహోపకరణాలన్నీ ఒకే చోట అందుబాటులో ఉంటాయన్నారు. అన్ని కంపెనీల ఎలక్ట్రానిక్ గృహోపకరణాలను నాణ్యంగా, నమ్మకంగా అందుబాటు ధరల్లో అందించటమే సత్యా సంస్థ లక్ష్యమన్నారు. ప్రారంభం సందర్భంగా ప్రత్యేక ఆఫర్లు ఉన్నాయన్నారు. అంతేగాక వివిధ రకాల బ్రాండ్లకు చెందిన మొబైల్ ఫోన్‌ల నుంచి మిక్సీలు, వాషింగ్‌మెషీన్లు, ఎయిర్ కూలర్లు అందుబాటులో ఉంచారు.

ఎన్నారై టీడీపీ విభాగం విరాళం



విజయవాడ వరదల నేపథ్యంలో ఎన్నారై టీడీపీ విభాగం భారీ విరాళాన్ని అందజేసింది. వారి తరుపున పలువురు టీడీపీ నేతలు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్‌కు 31,155 డాలర్లు, భారత కరెన్సీ ప్రకారం రూ. 26 లక్షల చెక్కును అందజేశారు. - గుంటూరు

ఆటో బోల్తా.. ఇద్దరు మృతి



సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ కృష్ణారావు

నూజెండ్ల, సెప్టెంబరు 16: మండలంలోని తుర్లపాడు సమీపంలో సోమవారం జరిగిన ఆటో ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పమిడిపాడుకు చెందిన ఆటో వినుకొండ వెళ్తుండగా గ్రామానికి చెందిన టంగుటూరి పెద కోటిలింగం(70), కొత్తపమిడిపాడుకు చెందిన పానకాల వెంకటేశ్వర్లు(75) ఆటో ఎక్కారు. మార్గమధ్యంలో తెల్లబాడు సమీపంలో ఆటో అదుపు తప్పి రోడ్డు పక్కనే ఉన్న గోతిలో పడటంతో సంఘటనా స్థలంలోనే కోటిలింగం మృతి చెందగా, వినుకొండలో చికిత్స పొందుతూ పానకాల వెంకటేశ్వర్లు మృతి చెందాడు. వీరితోపాటు మరో ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. సంఘటనా స్థలాన్ని ఐనవోలు ఎస్ఐ కృష్ణారావు పరిశీలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృత దేహాలను పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు.

పీబీసీ కాలువలో పడి వివాహిత మృతి



కుంచా శివ (ఫైల్ ఫొటో)

నకరికల్లు, సెప్టెంబరు 16: భార్యాభర్తలు బైక్‌పై వెళ్తుండగా బైక్ అదుపు తప్పి బెల్లంకొండ బ్రాంచ్ కెనాల్‌లో పడింది. ఈ ప్రమాదంలో భర్త ఒడ్డుకు రాగా భార్య నీటిలో మునిగి మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నకరికల్లు ఇందిరమ్మ కాలనీలో కుంచా వెంకట రామిరెడ్డి, అతని భార్య శివ నివాసం ఉంటున్నారు. సోమవారం ఉదయం 10:30 గంటల సమయంలో శ్రీరాంపురం గ్రామంలోని పీబీసీ కాలువ మార్గాన నరసింగపాడు బంధువుల ఇంటికి బయలు దేరారు. రైల్వే ట్రాక్ సమీపానికి వెళ్లేసరికి కుక్క అడ్డుగా వచ్చింది. కుక్కను తప్పించే ప్రయత్నంలో బైక్ అదుపు తప్పి కాలువలో పడింది. బైక్‌పై ప్రయాణిస్తున్న వెంకట రామిరెడ్డి ఒడ్డుకు చేరుకోగా, అతని భార్య శివ కాలువలో మునిగిపోయి మృతి చెందింది. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

మద్యం షాపులో చోరీ

పొన్నూరుటౌన్, సెప్టెంబరు16: పొన్నూరు పట్టణంలోని ప్రభుత్వ మద్యం షాపులో నగదు చోరీ సంఘటపై అర్బన్ పోలీసులకు సోమవారం ఎక్సైజ్ అధికారులు ఫిర్యాదు చేశారు. అర్బన్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. పట్టణంలోని ఐలాండ్ సెంటర్ సమీపంలో బాపట్ల బస్టాండ్‌లో ప్రభుత్వ మద్యం దుకాణం నిర్వహిస్తున్నారు. గత రెండు రోజులుగా బ్యాంక్‌కు సెలవు కావటంతో విక్రయం తాలూకు నగదు సుమారు రూ.9.70 లక్షలు క్యాష్ కౌంటర్‌లో నిల్వ ఉంచి సిబ్బంది ఇళ్లకు వెళ్లారు. సోమవారం దుకాణం నిర్వహణకు సిబ్బంది రాగా వెనుక వైపు షట్టర్ పగలగొట్టి ఉండటాన్ని గమనించి చోరీ జరిగినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎక్సైజ్ అధికారుల ఫిర్యాదు మేరకు అర్బన్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

నిరుద్యోగులకు సెల్‌ఫోన్, టైలరింగ్‌లో ఉచిత శిక్షణ

గుంటూరు(విద్య), సెప్టెంబరు 16: యూనియన్ బ్యాంకు గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు సెల్‌ఫోన్, టైలరింగ్‌లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు డైరెక్టర్ జీబీ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సెల్‌ఫోన్ రిపేరింగ్‌కు 19 నుంచి 45 ఏళ్ల వయస్సు ఉండి పది పాస్ లేదా ఫెయిలైన వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. టైలరింగ్‌కు యువతులు, మహిళలు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. వివరాలకు 0863-2336912, 9700687696 సంప్రదించాలని సూచించారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

- విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.45
- నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	121, 129,140
చికెన్ విత్ స్కిన్	228.00
చికెన్ స్కిన్ లెస్	238.00

పల్నాడు వార్తలు

మాచర్ల గురజాల సత్తెనపల్లి పెదకూరపాడు



జెర్రివాగు లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

జెర్రివాగు లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని పూర్తిచేస్తాం

● మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

మాచర్లటౌన్, సెప్టెంబరు 16: వెల్దుర్తి మండల పరిధిలోని ప్రజలకు తాగు, సాగునీరు అందించే జెర్రివాగు లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని త్వరలోనే పూర్తి చేస్తామని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. నిర్వహణ సరిగాలేక లిఫ్ట్ ఇరిగేషన్ పథకం అటకెక్కిందని, గత వైసీపీ ప్రభుత్వ హయాం లో మోటార్లు, పలువిద్యుత్ పరికరాలు చోరీకి గురయ్యాయని రైతులు ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి దృష్టికి తీసుకురాగా సోమవారం ఆయన లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ జెర్రివాగు లిఫ్ట్ ఇరిగేషన్‌కు సంబంధించిన నిర్వహణ వ్యయానికి అంచనాలు రూపొందించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్తామన్నారు. త్వరలోనే లిఫ్ట్ ఇరిగేషన్ పథకం అందుబాటులోకి తీసుకొచ్చి రైతులకు సాగు నీరు, మండల ప్రజలకు తాగునీరు అందిస్తామన్నారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు రాజబోయిన మధుయాదవ్, రెడ్యానాయక్, వజ్రం నాయక్, మండలపు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే పీఆర్కేకి ఎదురు దెబ్బ

● కండ్లకుంటకు చెందిన 50 బీసీ కుటుంబాలు టీడీపీలో చేరిక

మాచర్లటౌన్, సెప్టెంబరు 16: వైసీపీ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి స్వగ్రామమైన వెల్దుర్తి మండలం కండ్లకుంట గ్రామంలో వైసీపీకి చెందిన 50 బీసీ కుటుంబాలు సోమవారం ఆపార్టీని వీడి టీడీపీలో చేరాయి. శ్రీకాంత్‌రెడ్డి, చెన్నకేశవరెడ్డి ఆధ్వర్యాన మండల కేంద్రమైన వెల్దుర్తిలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సమక్షంలో వారు టీడీపీ కండువా కప్పుకున్నారు.

చిరస్మరణీయుడు డాక్టర్ కోడెల

● సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ
● తాలూకా సెంటరులో కోడెల విగ్రహ ఏర్పాటుకి శంకుస్థాపన
● పంచాయతీ అతిథిగృహానికి కోడెల శివప్రసాదరావు పేరు



ఆదరణ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేస్తున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ, టీడీపీ నేతలు

సత్తెనపల్లి, సెప్టెంబరు 16 : సత్తెనపల్లి నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుంచిన డాక్టర్ కోడెల శివప్రసాదరావు ప్రజల హృదయాల్లో చిర స్థాయిగా నిలిచిపోయారని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారా యణ అన్నారు. పట్టణంలోని తాలూకా సెంటరులో డాక్టర్ కోడెల శివప్రసాదరావు విగ్రహ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. డాక్టర్ కోడెల 5వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని ఆదరణ, మొల్ల మాంబ వృద్ధాశ్రమాల్లో అన్నదానంచేసి దుప్పట్లు పంపిణీ చేశారు. పంచాయతీ రాజ్ అతిథి గృహానికి కోడెల శివప్రసాద రావు పేరు నామకరణం చేశారు. అక్కడ ఏర్పాటుచేసిన డాక్టర్ కోడెల, ఎన్టీఆర్ విగ్రహా లకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.



పట్టణంలోని తాలూకా సెంటర్‌లో కోడెల విగ్రహ నిర్మాణానికి శంకు స్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

ఈ కార్యక్రమాల్లో టీడీపీ నేతలు ఎలినేడి రామ స్వామి, కొల్లిపర కాశీ విశ్వనాథం, న్యాయవాది పోసాని వెంకటేశ్వర్లు, చౌట శ్రీనివాసరావు, ఆతుకూరి నాగేశ్వరరావు, నూర్‌బాషా జాన్‌బాబు, కోమటినేని శ్రీనివాసరావు, ఆళ్ళ అమరేశ్వరరావు, పూజల వెంకట కోటయ్య, పల్లపాటి పెద్దిరాజు, సయ్యద్ పెద కరిముల్లా, రాంబో బుడే, పురుషోత్తంనాయక్, అంకాళ్ళ ప్రభుదాసు, కే.సత్యనారాయణ, బాప య్యచౌదరి, దరువూరి నాగేశ్వరరావు, అనుమోలు జయరామ్, వీ.వెంక టేశ్వర్లు, కంభాల వెంకటేశ్వర్లు, ఎంవీ చలప తిరావు, వీ.అజయ్, బీ.రాజేశ్వరి, కే.సంధ్య, రాజు, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

సాయంత్రం పట్టణంలోని రామోజీరావు ప్రాంగణంలో కోడెల వర్ధంతి సభ నిర్వహించారు. ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ, సీనియర్ న్యాయవాది పోసాని వెంకటేశ్వర్లు, డాక్టర్ కోడెల శివరామ్‌లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు.

కార్యక్రమంలో నేతలు ముక్కపాటి రామ చంద్రరరావు, భీమినేని వందనాదేవి, బాపయ్య చౌదరి, తురగా మేరీ గ్రేస్, పుట్టా శంకరరావు, తాళ్ళ వెంకటేష్ యాదవ్, కోట జోసెఫ్, వీ. వెంకటే శ్వర్లు, కరిముల్లా, కొల్లిపొర కాశీ విశ్వనాథం, ఆళ్ళ అమరేశ్వరరావు, మస్తాన్‌వలి, కంభాల వెంకటేశ్వర రావు, అబ్దుల్ నబీ, కళ్ళం విజయ భాస్కర్‌రెడ్డి, టీడీపీ, జనసేన నేతలు పాల్గొన్నారు.

పరిపూర్ణ రాజకీయవేత్త కోడెల : శివరామ్

సత్తెనపల్లి రూరల్ : ఎమ్మెల్యేగా, మంత్రిగా శాసన సభాపతిగా బహుముఖ సేవలందించిన డాక్టర్ శివప్ర సాద్ పరిపూర్ణ రాజకీయవేత్త అని ఆయన కుమారుడు, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోడెల శివరామ్ అన్నారు. మాజీ స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు 5వ వర్ధంతిని మండలంలోని భీమవరం, పెదమక్కెన, గోరంట్ల, లక్ష్మీపురం తదితర గ్రామాల్లో నిర్వహిం చారు. ఆయా కార్యక్రమాల్లో పాల్గొన్న శివరామ్ కోడెల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. కార్యక్రమాల్లో కొల్లు మల్లే శ్వరరావు, నలజాల కృష్ణ ప్రసాదు, బాదర బోయిన వెంకట రావు, నలబోతు పాపారావు, మాజీ ఎంపీటీసీ మేడూరి రవీంద్రబాబు, ఆయా గ్రామాల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, కోడెల అభిమానులు పాల్గొన్నారు.



లక్ష్మీపురంలో కోడెల విగ్రహానికి నివాళులర్పిస్తున్న డాక్టర్ కోడెల శివరామ్



ఎంపీ లావుకి వినతిపత్రం అందజేస్తున్న టీడీపీ మైనార్టీ సెల్ నేతలు

ఎంపీ లావుకి మైనార్టీ నేతల వినతి

పిడుగురాళ్ల, సెప్టెంబరు16: మైనార్టీల మనోభావాలను దెబ్బతీసే విధంగావున్న వక్ఫ్ సవరణబిల్లును పార్లమెంట్‌లో ఆమోదించకుండా మైనార్టీల భూములకు రక్షణ కల్పించాలని కోరుతూ టీడీపీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ అమీర్‌అలి నేతలతో కలిసి సోమ వారం ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలుకి వినతిపత్రం అందజేశారు. ముందుగా మహ్మద్ ప్రవక్త జీవిత విశేషాలను తెలియజేసే తెలుగు గ్రంథాన్ని ఎంపీకి బహూకరించారు. కార్యక్రమంలో అబ్దుల్ హఫీజ్ సాబ్, షేక్‌మాబు, సైదావలి, షేక్ ఖలీల్, సుభాని, ఖాశిం షరీఫ్, సయ్యద్ ఖలీల్, సైదా, అబ్దుల్లా, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు

మాచవరం, సెప్టెంబరు 16: మహమ్మద్ ప్రవక్త పుట్టిన రోజు పుర స్కరించుకొని సోమవారం మండలంలోని గ్రామాల్లో మిలాద్ ఉన్ నబీ వేడుకలను ముస్లింలు ఘనంగా నిర్వహించారు. ముస్లింలు తెల్లవారుజాము నుంచే మసీదులు, ఈద్గాల వద్ద ప్రార్ధనలు చేశారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రపంచంలో శాంతి పూర్వక మానవసమాజాన్ని నెలకొల్పేందుకు తన జీవితాన్ని అంకితం చేసిన కారణ జన్ముడు మహమ్మద్ ప్రవక్త అని ఈ సందర్భంగా ముస్లిం ప్రవక్తలు తెలియజేశారు.

ఉమెన్స్ టైలర్స్ కోర్సులో ఉచితశిక్షణ

నకరికల్లు, సెప్టెంబరు 16: స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాల నుకొనే గ్రామీణ మహిళలకు ఉమెన్స్ టైలర్ కోర్సులో ఉచితంగా శిక్షణ ఇస్తున్నట్లు యూనియన్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ డైరెక్టర్ జీబీ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలి పారు. శిక్షణా కాలంలో ఉచిత హాస్టల్, భోజన వసతి కల్పిస్తామ న్నారు. ఆసక్తిగల మహిళలు 9700687696, 8125397953, 9949930155 నెంబర్లను సంప్రదించాలని ఆయన సూచించారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు

వెల్దుర్తి, సెప్టెంబరు 16: మండల కేంద్రమైన వెల్దుర్తిలోని కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రిన్సిపాల్ డీ.గంగాభవానిబాయి, మండంలోని శిరి గిరిపాడులోని గిరిజన ఆశ్రమ పాఠశాల హెచ్‌ఎం పద్మ, ఉపాధ్యా యురాలు సుజాతలు ఆచార్య దేవోభవ జాతీయ ఉత్తమ ఉపాధ్యా యురాలు అవార్డులకు ఎంపికయ్యారు. భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 137వ జయంతిని పురస్కరించుకొని యువతేజం ట్రస్టు, కలాం విజన్ ఆధ్వర్యాన తిరుపతిలో సోమవారం జరిగిన ఉపాధ్యా య దినోత్సవ కార్యక్రమంలో రాధాకృష్ణన్ మనువడు సుబ్రహ్మణం వీరికి అవార్డులను అందజేశారు. అవార్డులు అందుకున్న వారికి మండల ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

'బ్రదర్' పుస్తకావిష్కరణ

మాచర్లటౌన్, సెప్టెంబరు 16: వినుకొండకు చెందిన ప్రసిద్ధ కవి కరిముల్లా రచించిన బ్రదర్ పుస్తకాన్ని సోమవారం పట్టణంలోని అబ్దుల్ కలాం సమితి కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా సేవా సమితి అధ్యక్షుడు పాషావలి మాట్లాడుతూ హిందూ ముస్లిం సమైక్యతకు, సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా కరి ముల్లా కవిత్వం ఉందన్నారు. అనంతరం కరిముల్లాను దుశ్శాలు వలతో సన్మానించి బ్రదర్ పుస్తకాన్ని ఆవిష్కరించారు.

నేడు 'స్వచ్ఛతా హిసేవ' పై సమావేశం

మాచవరం, సెప్టెంబరు 16: స్థానిక మండల పరిషత్ కార్యాల యంలో మంగళవారం 'స్వచ్ఛతాహి సేవ' కార్యక్రమంపై జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సమావేశం, ర్యాలీలు నిర్వహిస్తు న్నామని ఎంపీడీవో ప్రసాదు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. ఈకార్యక్రమాల్లో మండలస్థాయి అధికారులు, ఆయా పంచా యతీల కార్యదర్శులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఎంపీపీ, జడ్పీటీసీలు తప్పక పాల్గొనాలని ఎంపీడీవో ప్రసాదు కోరారు.

విద్యుదాఘాతంతో ఇల్లు దగ్ధం

దాచేపల్లి, సెప్టెంబరు 16 : విద్యుదాఘాతంతో ఇల్లు దగ్ధమైన ఘటన సోమవారం మండలంలోని తక్కెళ్లపాడు గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన వట్టివు కుమారి ఇంట్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ఏర్పడి సామగ్రి దగ్ధమైంది. దాచేపల్లి తహసీల్దార్ కుటుం బరావు ఆదేశాలతో వీఆర్వో వాణి, సర్పంచ్ కిచ్చంశెట్టి లక్ష్మీనారాయ ణలు బాధితులను పరామర్శించారు. టీడీపీ నేతలు ఆవుల శివకృష్ణ, పోలిశెట్టి బ్రహ్మానందరావు, బండి శ్రీనివాసరావు, కిచ్చంశెట్టి పకీరయ్య, మామిడి చంద్రశేఖరరావు, వీఆర్‌ఏ రత్నకుమార్‌లు బాధిత కుటుం బానికి నిత్యావసరాలను అందజేశారు.

యువకుడిపై కత్తితో దాడి

అమరావతి, సెప్టెంబరు 16: మండల పరిధిలోని ఉంగుటూరు గ్రామంలో పొంగులూరి రాజేష్ అనే యువకుడిపై కత్తితో దాడి జరిగింది. పాత రాజకీయ కక్షల నేపథ్యంలో అదే గ్రామానికి చెందిన రమేష్, అతని సోదరుడు రాంబాబు మరో ఇద్దరు కలిసి తనపై కత్తితో దాడి చేశారని బాధితుడు రాజేష్ పోలీసులకు ఫిర్యాదుచేశాడు రాజేష్‌కు శరీరంపై రెండుచోట్ల గాయాలు కావడంతో స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం గుంటూరులోని ఓ ప్రయివేటు వైద్యశాలకు తరలించారు.

డాక్టర్ కోడెలకు ఘన నివాళులు

రాజుపాలెం,సెప్టెంబరు16: డాక్టర్ కోడెల శివప్రసాదరావు 5వ వర్ధంతి సందర్భంగా సోమవారం బలిజేపల్లి గ్రామంలో టీడీపీ మం డల అధ్యక్షుడు పల్లపాటి పెద్దిరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. డాక్టర్ కోడెల చిత్రపటానికి నివాలర్పించారు. అనంతరం అనాథ పిల్లల, వృద్ధాశ్రమంలో అన్నదానం చేశారు.


నకరికల్లు: స్థానిక టీడీపీకార్యాలయంలో డాక్టర్ కోడెల శివప్రసాద రావు చిత్రపటానికి నకరికల్లు టీడీపీ అధ్యక్షుడు తిరుమలశెట్టి వెంకట రావు, టీడీపీ నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

క్రోసూరు: క్రోసూరులో టీడీపీ నేతలు కోడెల చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ కాంద్రు కాశయ్య, టీడీపీ నేతలు వెంకటరామి రెడ్డి, యోహాన్, పూర్ణ,షేక్ సలాం, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

గండి పూడ్చండి.. నీరు విడుదల చేయండి

● 15 రోజుల క్రితం ఎర్రబాలెం మేజరుకు గండి..
● పట్టించుకోని అధికారులు.. ఎండిపోతున్న వరి పైర్లు
● ఎమ్మెల్యే స్పందించి ఆదుకోవాలని రైతుల వేడుకోలు..

బెల్లంకొండ, సెప్టెంబరు 16: ఇటీవల భారీ వర్షాలకు మండంలోని నాగిరెడ్డి పాలెం ప్రాథమిక పాఠశాల సమీపంలో ఉన్న ఎర్రబాలెం మేజరుకు 15 రోజుల క్రితం గండి పడింది. విషయం తెలుసుకున్న కెనాల్స్ అధికారులు అప్పుడే గండి పడిన ప్రదేశాన్ని పరిశీలించారు. ఎర్రబాలెం మేజరుకు నీరు వదిలితే గండి పూడ్చటం కష్టమవుతుందని అధికారులు నీటి విడుదలను నిలుపదల చేశారు. దీంతో గరికపాడు మైనర్, కొత్తపాలెం కాలువ సమీపంలోని 500 ఎకరాల వరి పైరు దెబ్బతినే పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికే బెల్లంకొండ, నాగిరెడ్డిపాలెం, కొత్తపాలెం, వన్నాయపాలెం, గరికపాడు గ్రామాల్లో నాట్లు వేసినట్టు రైతులు పేర్కొన్నారు. గండి పూడ్చి నీరు విడుదల



నీరు లేక ఎండిపోతున్న వరి పైరు

చేయండని 15రోజులనుంచి కెనాల్స్ అధికారుల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడం లేదని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే ఎకరానికి రూ.15వేలు నుంచి రూ.20 వేలు ఖర్చుపెట్టి నాట్లు వేశామని, ఇప్పుడు ఆ పైరంతా పొలంలోనే ఎండి పోతోందని ఆవేదన చెందుతున్నారు.

ఈవిషయంపై బెల్లంకొండ రైతు చావలి చంద్రారావు మాట్లా డుతూ.. నాలుగు ఎకరాల్లో వరి వేశానని, ఇప్పటికే నీరు లేక పొలాల్లో నేల నెర్రెలిచ్చిందని ఆవేదన వ్యక్తం చేశాడు. అలాగే నాగిరెడ్డిపాలెం రైతు బుల్‌రెడ్డి మాట్లాడుతూ.. తనకున్న రెండు ఎకరాలతో పాటు మూడు ఎకరాలను కౌలుకు తీసుకొని వరి వేశానని, నీరు లేక పైరు ఎండిపోతోందన్నారు. ఇప్పటికే సుమారుగా రూ.80 వేలు నుంచి రూ.లక్ష పెట్టుబడి పెట్టానని, అధికారులు నీరు విడు దల చేసి పైరుని, తమను కాపాడాలని కోరారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్, అధికారులు స్పందించి ఎర్రబాలెం మేజరుకు గండి పూడ్చి గరికపాడు మైనర్, కొత్తపాలెం కాలువలకు సాగునీరు వచ్చేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.



ఎర్రబాలెం మేజరుకి పడిన గండి, పంట కాలువలో సాగు నీరులేని వైనం



కుంకలగుంట గ్రామంలో బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులు

నిమజ్జన ఊరేగింపులో తీవ్ర ఉద్రిక్తం

● కుంకలగుంటలో రెండు సామాజిక వర్గాల మధ్య వైరం
● ఒకరిపై దాడి నేపథ్యంలో ఊరేగింపును అడ్డుకున్న మరో వర్గం
● పోలీసుల జోక్యంతో పరిస్థితి ప్రశాంతం
● గ్రామంలో పోలీస్ పికెట్.. 144 సెక్షన్ కొనసాగింపు

నకరికల్లు, సెప్టెంబరు 16 : నకరికల్లు మండలం కుంకలగుంట గ్రామంలో ఆదివారం రాత్రి రెండు సామాజిక వర్గాల మధ్య ఏర్పడిన ఘర్షణ ఉద్రిక్తతకు దారితీసింది. వివరాల్లోకి వెళితే నకరికల్లు మండలం కుంకలగుంట గ్రామంలో ఆదివారం ఒక సామాజిక వర్గానికి చెందిన యువకుడిపై మరో సామాజిక వర్గం వారు ఆదివారం దాడి చేశారు. అదే రోజు సాయంత్రం దాడిచేసిన సామాజిక వర్గానికి చెందినవారు వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని చేపట్టారు. వారు నిమజ్జన ఊరేగింపును బాధిత యువకుడి సామాజిక వర్గంవారు ఉండే వైపుగా తీసుకు వచ్చే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో 'మాపై దాడిచేసిన మీరు.. మా వీధిలోకి ఊరేగింపుగా రావడానికి వీల్లేదు' అంటూ బాధిత సామా జిక వర్గంవారు అడ్డుకున్నారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని రెండు సామాజిక వర్గాల మధ్యగా ఉండి, పరిస్థితిని సమీక్షించారు. అదనపు పోలీసు బలగాలను రప్పించి ఘర్షణ జరుగకుండా నివారించారు. పోలీసులు ఆదివారం రాత్రి, సోమవారం తెల్లవారే వరకు అక్కడే ఉన్నారు. ఊరేగింపు ముందుకు కొనసాగాలని ఒకరు, ముందు కొస్తే ఊరుకోమని మరొకరు పట్టుబట్టడంతో పరిస్థితి మళ్లీ ఉద్రిక్తమైంది. పోలీసులు రెండు సామాజిక వర్గాల వారికి నచ్చజెప్పి, వెనక్కిపంపి పరిస్థితిని చక్కదిద్దారు. ఆదివారం రాత్రి ఘటనల దృష్ట్యా గ్రామంలో సోమవాకం 144వ సెక్షన్‌ను, పోలీసు పికెట్‌ను ఏర్పాటు చేశారు. ఇదిలా ఉండగా మంగళవారం బాధిత యువకుడి సామాజిక వర్గానికి చెందిన వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమం జరుగనుంది. ఆ సమయంలో ఎలాంటి ఘటనలు చోటు చేసుకుం టాయోనని పోలీసు అధికారులు పికెట్‌లను కొనసాగిస్తున్నారు. గ్రామంలోని ఈ రెండు వేర్వేరు సామాజికవర్గాలు కూటమి పార్టీలకు చెందినవి కావటం గమనార్హం. అత్యంత సమస్యాత్మక గ్రామంగా పేరున్న కుంకలగుంటలో శాంతి భద్రతలపై ప్రత్యేక దృష్టి సారించాలని గ్రామస్థులు కోరుకుంటున్నారు.



పరికరాలు అందజేస్తున్న రోటరీ ప్రతినిధులు శరత్‌చౌదరి, అశోక్‌బాబు

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో

దివ్యాంగులకు పరికరాల అందజేత

పిడుగురాళ్ల, సెప్టెంబరు 16:పిడుగురాళ్ల రోటరీక్లబ్ ఆఫ్ లైమ్‌సిటీ ఆధ్వర్యం లో సోమవారం పిడుగురాళ్లలో దివ్యాంగులకు క్లబ్ జిల్లా గవర్నర్ శరత్‌చౌదరి చేతుల మీదుగా వీల్ ఛైర్లు, జైపూర్ కృత్రిమ కాళ్లను అందజేశారు. గత నెలలో వైద్యశిబిరం నిర్వహించగా వారిలో 120 మందికి జైపూర్ కృత్రిమ కాళ్లు, 120 మందికి వీల్ ఛైర్లు అవసరమని గుర్తించి వారందరికీ సుమారు రూ.12 లక్షలకు పైగా విలువైన పరికరాలను అందజేసినట్లు క్లబ్ అధ్యక్షుడు గుండా అశోక్‌బాబు తెలిపారు. కార్యక్రమంలో నీరుమళ్ల రాజేష్, గుర్రం కృష్ణ కాంత్, భవనాశి నరసింహారావు, జుజ్జూరి మురళీ, పసుమర్తి సుబ్రహ్మణ్యం, వడ్డవల్లి సాంబశివరావు, పాండురంగ శ్రీను, సయ్యద్ అమీర్‌అలి, డాక్టర్ పిల్లి చెన్నయ్య, డాక్టర్ పంగులూరి విష్ణుబాబు, ఆత్మకూరి గురవయ్య, పచ్చి పులుసు పావయ్యగుప్తా తదితరులు పాల్గొన్నారు.

వధువుకు మంగళసూత్రం బహూకరణ

క్రోసూరు, సెప్టెంబరు 16 : ఊటుకూరు గ్రామ మాజీ సర్పంచ్, టీడీపీ నాయకురాలు వేగుంటరాణి సోమవారం ఓ వధువుకి మంగళ సూత్రాన్ని బహూకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామానికి చెందిన రాజకుమారి అనే యువతి వివాహం సందర్భంగా ఆమెకు మంగళ సూత్రాన్ని అందించినట్లు తెలిపారు. ఇప్పటివరకు తాను 59 మందికి వివాహ సందర్భం లో మంగళసూత్రాలు అందించినట్లు వేగుంటరాణి తెలిపారు. అనంతరం రాజకుమారి వివాహానికి హాజరై వధూవరులను ఆమె ఆశీర్వదించారు.


జాతీయస్థాయి ఖోఖో పోటీలకు కారంపూడి

జడ్పీ హైస్కూలు విద్యార్థి



విద్యార్థి రెయిన్‌పాల్

కారంపూడి, సెప్టెంబరు 16: జాతీయస్థాయి ఖోఖో పోటీలకు తమ పాఠశాల విద్యార్థి ఎంపికైనట్లు స్థానిక బ్రహ్మానాయుడు జిల్లాపరిషత్ హైస్కూలు ప్రధానో పాధ్యాయుడు అనంతశివ సోమవారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు. 9వ తరగతి చదువుతున్న రెయిన్ పాల్ ఆదివారం బాపట్ల జిల్లా జెపంగులూరులో జరి గిన సబ్ జూనియర్ ఖోఖో జట్ల ఎంపిక పోటీల్లో ప్రతిభకనబరిచి జాతీయస్థా యికి ఎంపికైనట్లు తెలిపారు. ఈనెల 16 నుంచి 26 వరకు రెయిన్‌పాల్ జేపం గులూరులో శిక్షణ పొంది 28 నుంచి అక్టోబరు 2వ తేదీ వరకు జార్ఖండ్ రాష్ట్రంలో జరిగే జాతీయ స్థాయి సబ్ జూనియర్ ఖోఖో పోటీల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తాడని హెచ్‌ఎం తెలిపారు.



త్రిశక్తి పీఠంలో కొలువుదీరిన గణనాథుల విగ్రహాలు

గణేషుని విగ్రహాల సామూహిక నిమజ్జనం

● వివిధ ప్రాంతాల్లో ఉత్సాహంగా లడ్డూ వేలం

అమరావతి, సెప్టెంబరు 16: వినాయకచవితి ఉత్సవాల్లో భాగంగా వివిధ పట్టణాలలోని సాయి మందిరాలలో పూజలు అందుకున్న గణనాథుల ఉత్సవ మూర్తులను సోమవారం అమరావతిలోని కృష్ణానదిలో నిమజ్జనం చేశారు. గుంటూరు, చిలకలూరిపేట, తెనాలి, అమరావతి, దుగ్గిరాల పట్టణా ల్లోని సాయిమందిరాల నుంచి గణేషుని విగ్రహాలను స్థానిక త్రిశక్తిపీఠంలో ఉంచి పూజలు నిర్వహించిన అనంతరం కృష్ణానదిలో నిమజ్జనం చేశారు. కార్యక్ర మంలో సత్యసాయి సేవా సంస్థల అధ్యక్షులు నారాయణరావు, జెట్టి రోశారావు, చేకూరిజాజిబాబు ఆయా సాయిమందిరాల నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నా రు. కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ప్రసాదాలు అందజేశారు.

క్రోసూరు: క్రోసూరులోని విద్యానగర్‌లో ఏర్పాటుచేసిన గణేషుని మండపం వద్ద లడ్డు వేలం నిర్వహించగా రూ.1,01,116లకు దాడి చంద్రమౌళి దక్కించు కున్నారు. అనంతరం నిమజ్జనోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు.

కారంపూడి: మండలంలోని ఇనుపరాజుపల్లిలో గణేషుని విగ్రహాన్ని సోమ వారం నిమజ్జనం చేశారు. లడ్డు ప్రసాదానికి వేలం నిర్వహించగా రూ. 24 వేలకు గ్రామానికి చెందిన గాలం అశోక్ సొంతం చేసుకున్నారు.

దుర్గి : మండలంలోని ముటుకూరు రోడ్డులో నిర్మాణ దశలో ఉన్న శ్రీవేంక టేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా స్వామి వారికి నివేదించిన లడ్డు ప్రసాదానికి వేలం పాట నిర్వహించగా రూ.77 వేలకు విద్యుత్ శాఖ రిటైర్డ్ లైన్‌మ్యాన్ వెలిదండి గోపాలరావు సొంతం చేసుకున్నారు.

పల్నాడు వార్తలు

నరసరావుపేట ● వినుకొండ ● చిలకలూరిపేట



నరసరావుపేటలో నూతనంగా ఆవిష్కరించిన డాక్టర్ కోడెల శివప్రసాదరావు, నందమూరి తారక రామారావు విగ్రహాలు

అభివృద్ధి స్ఫూర్తి ప్రదాత డాక్టర్ కోడెల

మాజీ స్పీకర్ శివప్రసాద్ విగ్రహావిష్కరణ సభలో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు



విగ్రహావిష్కరణ కార్యక్రమంలో కోడెలకు నివాళి అర్పిస్తున్న ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ, డాక్టర్ కోడెల శివరామకృష్ణ తదితరులు



కోడెల విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, నల్లపాటి రామచంద్రప్రసాదు, నరసింహారావు తదితరులు



జిల్లా కార్యాలయంలో కోడెల చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ, డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు తదితరులు

నరసరావుపేట టౌన్, సెప్టెంబరు 16: పల్నాడు అభివృద్ధి స్ఫూర్తి ప్రదాత డాక్టర్ కోడెల శివప్రసాదరావు అని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. సోమవారం పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట పట్టణం ప్రకాష్‌నగర్‌లో కోడెల ఐదో వర్ధంతి సందర్భంగా డాక్టర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు, నందమూరి తారక రామారావు విగ్రహాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ నరసరావుపేటలో 1983 నుంచి ఐదు సార్లు గెలవడమే కాకుండా అనేక శాఖలలో మంత్రిపదవులు నిర్వహించారని అన్నారు. ప్రతి ఒక్కరు డాక్టర్ కోడెల శివప్రసాదరావును స్మరించుకోవడానికి కారణం ఆయన చేసిన పోరాటం, అభివృద్ధే అన్నారు. కోటప్పకొండ అంటే గుర్తుకొచ్చేది కోడెల శివప్రసాదరావు అన్నారు. రెండు తెలుగు రాష్ట్రలలో క్యాన్సర్ ఇనిట్యూట్ అంటే గుర్తుకొచ్చేది బసవ తారకం క్యాన్సర్ ఆసుపత్రేనని అన్నారు. ప్రపంచంలో మంచి డాక్టర్లు అందరూ అక్కడ పనిచేస్తే మంచిపేరు వస్తుందని అనేలా తీర్చిదిద్దారన్నారు. సత్తెనపల్లిలో ఎన్‌టీర్ సాగర్‌లా నరసరావుపేటలో డాక్టర్ కోడెల శివప్రసాదరావు స్మృతివనం అభివృద్ధి చేయడానికి కమిటీ ఏర్పడితే తనవంతు సహకారం అందిస్తామన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ జిల్లాలో ప్రతి గుండెచప్పుడు కోడెల అని కొట్టుకుంటుందని అన్నారు. డాక్టర్ కోడల శివప్రసాదరావు నీతీనిజాయితీ, పట్టుదలతో ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారన్నారు. రూపాయి డాక్టర్‌గా ప్రజలకు సేవచేసి, ప్రజలతో మమేకమయ్యారన్నారు. మానవులలో మహనీయులు నందమూరితారక రామారావు, డాక్టర్ కోడెల శివప్రసాదరావు అన్నారు. పల్నాడు జిల్లాను డాక్టర్ కోడెల శివప్రసాదరావు జిల్లా నామకరణం చేయాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు రంగిశెట్టి రామకృష్ణ ప్రతిపాదించారు. కోడెల స్మృతి వనానికి ఎంపీ, ఎమ్మెల్యేలు కృషిచేస్తే తన వంతుగా రూ.25 లక్షలు విరాళంగా ఇస్తామని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోడెల శివరామకృష్ణ ప్రకటించారు. ముందుగా కోట నుంచి ప్రకాష్‌నగర్ వరకు ర్యాలీ జరిగింది. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నల్లపాటి రామచంద్రప్రసాదు, చంద్రా సూర్యనారాయణ చౌదరి, వెంకన్న చౌదరి, జనసేన రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ జిలానీ, మిరియాల వెంకట సుబ్బమ్మ, వినుకొండ మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, అప్పసాని రాజేష్, వల్లెపు నాగేశ్వరరావు, కనుమూరి లక్ష్మి, అడుసుమల్లి శ్రీనివాసరావు, కే నాగ జ్యోతి, టీడీపీ అభిమానులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

వడ్డెర సేవా సంఘం ఆధ్వర్యంలో...

నరసరావుపేట టౌన్, సెప్టెంబరు 16: పట్టణ వడ్డెర సేవా సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ కోడెల శివప్రసాదరావు ఐదో వర్ధంతి కార్యక్రమం పట్టణంలోని పల్నాడు రోడ్డులో నిర్వహించారు. డాక్టర్ కోడెల శివప్రసాదరావు విగ్రహానికి ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోడెల శివరామకృష్ణ, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి నల్లపాటి రామచంద్రప్రసాదు తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అన్న క్యాంటీన్‌లో వడ్డెర సేవా సంఘం ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకుడు, టీడీపీ నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు తిరుమలకొండ నరసింహారావు, సంగం పట్టణ అధ్యక్షుడు బత్తుల శివయ్య, కుంచాల బాజీ, తిరుమలకొండ గురవయ్య, కుంచాల శ్రీనివాసరావు, బి.హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ పల్నాడు జిల్లా కార్యాలయంలో...

పట్టణంలోని టీడీపీ పల్నాడు జిల్లా కార్యాలయంలో డాక్టర్ కోడెల శివప్రసాదరావు వర్ధంతి కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. కోడెల విగ్రహానికి ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు, డాక్టర్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు నివాళి అర్పించారు.

నియోజకవర్గ కార్యాలయంలో..

డాక్టర్ కోడెల శివప్రసాదరావు ఐదో వర్ధంతి కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు డాక్టర్ కోడెల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రంలో బులియన్ మర్చంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కపిలవాయి విజయకుమార్, నేలటూరి మురళి, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చిరస్మరణీయుడు డాక్టర్ కోడెల: కడియాల

పల్నాడు అభివృద్ధి స్ఫూర్తి ప్రదాత డాక్టర్ కోడెల శివప్రసాదరావు ప్రజల హృదయాలలో చిరస్మరణీయుడని దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ కడియాల లక్ష్మి, డాక్టర్ కడియాల లలిత్‌సాగర్ అన్నారు. సోమవారం టీడీపీ పల్నాడు జిల్లా కార్యాలయంలో వర్ధంతి సందర్భంగా డాక్టర్ కోడెల శివప్రసాదరావు చిత్రపటానికి నివాళి అర్పించారు. .

రక్తదాన శిబిరం

నరసరావుపేట టౌన్, సెప్టెంబరు 16: డాక్టర్ కోడెల శివప్రసాదరావు 5వ వర్ధంతి సందర్భంగా కోటలోని డాక్టర్ కోడెల శివప్రసాదరావు ఆసుపత్రిలో చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం సోమవారం నిర్వహించారు. మెగా రక్తదాన శిబిరాన్ని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోడెల శివరామకృష్ణ, మాజీ మున్సిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బరాయగుప్త, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ మీరావలి ప్రారంభించారు. ముందుగా డాక్టర్ కోడెల శివప్రసారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ కోడెల శివరామకృష్ణ మాట్లాడుతూ పట్టణ ప్రజలు తాగేనీటిలో, టౌన్‌హాల్, షాదీఖానాలో డాక్టర్ కోడెల శివప్రసాదరావు జీవించే ఉన్నారన్నారు. అందరూ ఆరోగ్యంగా ఉండాలని నిర్మించిన స్టేడియం, ఆత్మగౌరవం కోసం నిర్మించిన మరుగుదొడ్లతో చిరస్థాయిగా నిలిచారన్నారు. కార్యక్రమంలో కనుమూరి లక్ష్మి, కదం నాగజ్యోతి, కొల్లి ఆంజనేయులు, ఎంఎస్‌ఆర్, కొక్కిరాల శ్రీనివాసరావు, మండాడి రవి, గట్టు సత్యనారాయణ, షేక్ మస్తాన్ షరీఫ్, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కోడెల అభిమానులు రక్తదానం చేశారు.

వినుకొండలో...

వినుకొండ, సెప్టెంబరు 16: పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో మాజీ మంత్రి కోడెల శివప్రసాదరావు ఐదో వర్ధంతిని టీడీపీ నాయకులు సోమవారం నిర్వహించారు. ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఆదేశాల మేరకు కోడెల చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తొలి స్పీకర్‌గా పనిచేసిన ఘనత కోడెలకు దక్కిందన్నారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి షమీమ్‌ఖాన్, పెమ్మసాని నాగేశ్వరరావు, జరపాల గోవిందనాయక్, రొడ్డా వీరాంజనేయరెడ్డి, కర్నాటి వెంకటరెడ్డి, పత్తి పూర్ణ, పెనెలు వెంకటనారాయణ, వజ్రాల కృష్ణారెడ్డి, సోమేపల్లి శ్రీనివాసరావు, సౌదాగర్ జానీ బాష, బత్తుల గోవిందరాజులు, ఆళ్ళ మన్నయ్య, గట్టుపల్లి శ్రీనివాసరావు, బారెడ్డి వెంకటేశ్వరెడ్డి, చికెన్ బాబు, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.



రక్తదాన శిబిరంను సందర్శించిన టీడీపీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోడెల శివరామకృష్ణ, సుబ్బరాయగుప్తా, షేక్ మీరావలి తదితరులు



కోడెల చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, తదితరులు



కోడెల చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ కడియాల లక్ష్మి, లలిత్‌సాగర్, తదితరులు




వైష్ణవి ట్రేడర్స్ షాపులో రికార్డులను పరిశీలిస్తున్న ఏడీఏ రవిబాబు, ఏవో అంజిరెడ్డి

రెండు ఎరువుల షాపుల లైసెన్సుల రద్దు

వినుకొండ టౌన్, సెప్టెంబరు 16: పట్టణంలో అధిక ధరలకు యూరియా, డీఏపీ ఎరువు బస్తాలను అమ్ముతున్న రెండు ఎరువుల దుకాణాల లైసెన్సులను రద్దు చేస్తున్నట్లు ఏడీఏ బి.రవిబాబు సోమవారం తెలిపారు. పట్టణంలోని మార్కాపురం రోడ్డులోని వైష్ణవి ట్రేడర్స్, బెల్లంకొండ శివ అగ్రిషాపుల్లో యూరియా, డీఏపీలను మండలంలోని చీకటీగలపాలెం గ్రామానికి చెందిన రైతులు ఎరువుల బస్తాలను షాపు యజమాని చెప్పిన ధరలకు కొనుగోలుచేసి, రాతపూర్వకంగా వినుకొండ వ్యవసాయ అధికారులకు ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన ఏడీఏ రవిబాబు షాపుల వద్ద విచారణ చేపట్టారు. రైతుల ఫిర్యాదు మేరకు వెంటనే షాపుల రిటైల్ లైసెన్సులను రద్దు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

వినాయక నిమజ్జనానికి వెళ్ళి వ్యక్తి గల్లంతు

శావల్యాపురం, సెప్టెంబరు 16: వినాయక నిమజ్జనానికి వెళ్ళిన వ్యక్తి కెనాల్‌లో గల్లంతైన సంఘటన మండలంలోని గంటవారిపాలెం సమీపంలోని అద్దంకి బ్రాంచ్ కెనాల్ వద్ద సోమవారం సాయంత్రం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు బాపట్ల జిల్లా సంతమాగులూరు మండలం మిన్నెకల్లు గ్రామానికి చెందిన కెల్లంపల్లి ప్రతాప్ (45) గ్రామస్థులతో కలసి వినాయక విగ్రహాన్ని నిమజ్జనం చేసేందుకు గంటవారిపాలెం సమీపంలోని అద్దంకిబ్రాంచ్ కెనాల్ వద్దకు వచ్చాడు. విగ్రహాన్ని కెనాల్‌లో పడేసే సమయంలో ప్రతాప్ విగ్రహంతో పాటు కెనాల్‌లో దూకాడు. కొంతసేపు ఈత కొట్టిన తర్వాత కెనాల్‌లో నీటి ప్రవాహం ఎక్కువగా ఉండడంతో ప్రతాప్ నీటిలో మునిగిపోయి గల్లంతయ్యాడు. విషయం తెలుసుకొన్న శావల్యాపురం ఎస్ఐ లేళ్ళ లోకేశ్వరరావు వెంటనే సిబ్బందితో కలసి సంఘటనా స్థలానికి చేరుకొని గల్లంతైన వ్యక్తి వివరాలు గ్రామస్థుల నుంచి సేకరించి అనంతరం ప్రతాప్ కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు.



వాలీబాల్ పోటీల్లో తలపడుతున్న ఉపాధ్యాయులు

ఉపాధ్యాయులకు ఆటలు పోటీలు

వినుకొండటౌన్, సెప్టెంబరు 16: ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటీఎఫ్) స్వర్ణోత్సవాల్లో భాగంగా స్థానిక గుడ్‌షెపర్డు స్కూల్‌లో ఉపాధ్యాయులకు సోమవారం ఆటల పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన వారికి డాక్టర్ ఇన్నారెడ్డి బహుమతులను అందచేశారు. షటిల్-సింగిల్‌లో బి.లచ్చానాయక్, డబుల్‌లో ఎ.వెంకట్రావు, లచ్చానాయక్‌లు, క్రికెట్ విన్నర్ సురేష్ టీమ్, వాలీబాల్‌లో ఎం.మహేష్ టీమ్, కబడ్డీలో వి.చిన్నపాపారావు, చెస్‌లో డి.కోటేశ్వరరావు, క్యారమ్స్‌లో ఎస్.సుందరరెడ్డి (సింగిల్) డి.రవి కుమార్, ఎం.మహేష్ (డబుల్స్) విజేతలుగా నిలిచారు. విజేతలకు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మి, రవిబాబు, అజయ్, జిలానీ, వెంకటరత్నం, రవికుమార్, శ్రీనివాసరాజు, రమేష్ ప్రసాద్, మల్లికార్జునరావు, మస్తాన్, సీనియర్ నాయకులు నాగేంద్రుడు, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు సన్మానం

శావల్యాపురం, సెప్టెంబరు 16: పల్నాడు బాలోత్సవం కమిటీ ఆధ్వర్యంలో నరసరావుపేటలోని ప్యారడైజ్ ఫంక్షన్‌హాలులో సోమవారం నిర్వహించిన పల్నాడు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు సన్మాన కార్యక్రమం జరిగింది. శావల్యాపురం మండలం నుంచి పల్నాడు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన బిళ్ళా రాజారమేష్, కమ్మరి శ్రీనివాసరాజులను ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబులు ఘనంగా సన్మానించారు. రాజారమేష్ కొత్తలూరు పంచాయతీ పరిధిలోని తుమ్మకుంట ప్రాథమిక పాఠశాల్లో హెచ్‌ఎంగా విధులు నిర్వహిస్తున్నారు. శ్రీనివాసరాజు శావల్యాపురం జడ్పీ పాఠశాలలో గణితశాస్త్ర ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నారు. వీరిని ఎంపీవోలు మద్దిగుంట్ల సాంబశివరావు, పుసులూరి లలితకుమారి, పలువురు ఉపాధ్యాయ సంఘాల నేతలు, ఉపాధ్యాయులు అభినందించారు.



నారాయణమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి దేవినేని, తదితరులు

ప్రత్తిపాటికి మాజీ మంత్రి దేవినేని పరామర్శ

చిలకలూరిపేట, సెప్టెంబరు 16: మాతృ వియోగం ఉన్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావును మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు సోమవారం పరామర్శించారు. ప్రతిపాటి తల్లి నారాయణమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఆయనతో పాటు రాష్ట్ర టీడీపీ నాయకులు పోతినేని శ్రీనివాసరావు, చిలకలూరిపేట మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, ఏపీ స్కిల్ డెవలప్మెంట్ ఈడీ అనిల్‌కుమార్, సాంబశివరావు తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

వరద బాధితులకు చిన్నారుల సాయం

చిలకలూరిపేట, సెప్టెంబరు 16: వరద బాధితులకు గ్రీన్‌వ్యాలీ స్కూల్ చిన్నారులు గుంటూరుకు చెందిన అమ్మానాన్న చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సాయం అందించారు. చిన్నారులు తమ తల్లిదండ్రులు ఇచ్చిన చిన్న మొత్తాలను పోగుచేసి రు.10,116లు వరద బాధితులకు సాయంగా పంపారు. స్కూల్ ప్రిన్సిపల్ మల్లెల హేమ, ఉపాధ్యాయులతో కలిసి ట్రస్ట్ సభ్యులకు ఈ మొత్తాన్ని అందచేశారు.

అనుమానాస్పద స్థితిలో వివాహిత మృతి



మృతి చెందిన జయమ్మ

నాదెండ్ల, సెప్టెంబరు 16: మండలంలోని గొరిజవోలు గ్రామ పరిధిలోని జ్యోతిర్మయి టెక్స్‌టైల్ కంపెనీలో డీ జయమ్మ (35) అనే వివాహిత అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఒరిస్సా రాష్ట్రానికి చెందిన జయమ్మ కంపెనీ క్వార్టర్స్‌లో నివాసం ఉంటూ కార్మికురాలిగా పని చేస్తున్నది. భర్తతో విబేదాలు రావటంతో కుమారుడు, కుమార్తెతో కలసి క్వార్టర్స్‌లో నివాసం ఉంటున్నది. కొద్ది రోజుల క్రితం ఒరిస్సా రాష్ట్రంలోని తన స్వగ్రామానికి వెళ్ళి శనివారం వచ్చింది. అదేరోజు రాత్రి కంపెనీలో విధులు నిర్వహించింది. ఆదివారం విధులకు గైర్హాజరైంది. సోమవారం ఉదయం కొడుకు, కుమారుడు, కుమార్తెలను బయటకు పంపింది. అనంతరం మధ్యాహ్నం ఫ్యాన్‌కు ఉరి వేసుకుంది. కాగా ఆమె ఆత్మహత్యకు కారణాలు తెలియాల్సి ఉంది. నాదెండ్ల ఎస్ఐ పుల్లారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నాదెండ్ల, సెప్టెంబరు 16: మండలంలోని పలు గ్రామాల్లో సబ్ స్టేషన్‌లో మరమ్మతుల దృష్ట్యా మంగళవారం విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్టు డీఈఈ అశోక్ కుమార్ తెలిపారు. నాదెండ్ల సబ్ స్టేషన్‌లో మరమ్మతుల వల్ల ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 3.30 గంటల వరకు బుక్కాపురం, రాజుగారిపాలెం, గుండంవారిపాలెం తదితర ప్రాంతాల్లో సరఫరా నిలిపి వేస్తున్నట్టు తెలిపారు.

జీవో 115ను రద్దు చేయాలంటూ నర్సుల ఆందోళన

ఈపూరు, సెప్టెంబరు 16: గత 15, 20 సంవత్సరాల నుంచి కాంట్రాక్టు పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న వారికి జీవో నం.115 వలన అన్యాయం జరుగుతుందని నర్సులు నిరసన తెలిపారు. ఈపూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న నర్సులు సోమవారం ప్లకార్డులు చేత పట్టుకొని న్యాయం చేయాలంటూ ఆందోళన చేపట్టారు. సచివాలయంలో ఏఎన్‌ఎంలుగా పనిచేసే వారిని ప్రభుత్వాసుపత్రులలో జీఎన్‌ఎంలుగా నియమించడం వలన శిక్షణపొంది ఎంతో అనుభవం ఉన్న తమకు అన్యాయం చేసినట్లేనని నర్సులు అన్నారు. శిక్షణ లేకుండా వచ్చి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటమేనన్నారు. జీవోను రద్దుచేసి న్యాయం చేయాలన్నారు.



ఈపూరు సామాజిక ఆరోగ్యకేంద్రం వద్ద ఆందోళన చేస్తున్న నర్సులు

కోలాహలంగా గణపతి విగ్రహాల ఊరేగింపు



నరసరావుపేటలో ఊరేగుతున్న భారీ గణపతి విగ్రహం



వినుకొండలో గణేషుని లడ్డూను దక్కించుకున్న మదమంచి లక్ష్మీసాయి స్వప్నను అభినందిస్తున్న మాజీ ఎమ్మెల్యే మక్కెన, నిర్వాహకులు



రొంపిచర్లలో వినాయకుని లడ్డును కైవసం చేసుకున్న బండారు అంకారావు కుటుంబ సభ్యులు

నరసరావుపేట, సెప్టెంబరు 16: కాకుమాను వారి వీధిలో ఏర్పాటుచేసిన గణపతి మండపంలోని భారీ వినాయక విగ్రహ ఊరేగింపు పట్టణంలో సోమవారం రాత్రి వైభవంగా జరిగింది. కాకుమాను వారి వీధి నుంచి ప్రారంభమైన ఊరేగింపు ప్రధాన వీధులగుండా సాగింది. అనంతరం గణపతి విగ్రహాన్ని ఉత్సవ కమిటీ నిమజ్జనానికి తరలించింది. డప్పు వాయిద్యాలు, యువకుల నృత్యాలు, దేవతల వేషధారణలతో గణపతి విగ్రహం ఊరేగింపు కోలాహలంగా సాగింది.

ఎస్‌బీఐ గణేషుని లడ్డూ రూ.2.26లక్షలు

వినుకొండటౌన్, సెప్టెంబరు 16: వినుకొండ పట్టణంలోని ఎస్‌బీఐ బజార్‌లో ఏర్పాటుచేసిన వినాయకుడి లడ్డూకు ఆదివారం వేలం నిర్వహించగా విశేష స్పందన లభించింది. ఈ వేలంలో లడ్డూ రూ.2.26 లక్షలు పలికింది. మార్కాపురం రోడ్డులోని ఆటోమొబైల్ షాపు యజమాని భార్య మదమంచి లక్ష్మీసాయి స్వప్న వేలంలో పాల్గొని రూ.2.26లక్షలు పెట్టి లడ్డును కైవసం చేసుకున్నారు. అదేవిధంగా చిన్న లడ్డును మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు యూత్ సభ్యులు రూ 1.60 లక్షలకు వేలంలో లడ్డును దక్కించుకున్నారు. ఆకులవారి వీధిలో వినాయక లడ్డును రూ.1.88 లక్షలకు కండ్ల చంటీ ఫ్రెండ్స్, మున్సిపల్ కార్యాలయం వద్ద వినాయకుని లడ్డును రూ.1.30 లక్షలకు ఇంటూరి లక్ష్మణ్ కైవసం చేసుకున్నారు.

● రొంపిచర్ల: మండలంలోని రొంపిచర్ల, కొనకంచివారిపాలెం గ్రామాల్లో నిమజ్జనోత్సవాలు వైభవంగా జరిగాయి. రొంపిచర్లలోని రాముల వారి దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహం, బుచ్చిబాపన్నపాలెంలోని విగ్రహం నిమజ్జనానికి తరలివెళ్ళింది. ఆదివారం రాత్రి శివ లింగాకారంలో సహస్ర లింగార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు.

రొంపిచర్లలో వినాయకుని లడ్డు రూ 1.05 లక్షలు

రొంపిచర్ల, సెప్టెంబరు 16: మండల కేంద్రమైన రొంపిచర్లలో దేవుడు మాన్యం కాలనీలో ఏర్పాటు చేసిన గణనాథుని విగ్రహం నిమజ్జనోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. వినాయకుని వద్ద ఉంచిన 11కేజీల లడ్డును బండారు అంకారావు రూ.లక్ష రూపాయలకు, ఐదు కిలోల లడ్డును రూ.1.05 లక్షలకు బండారు రాంబాబు వేలంలో దక్కించుకున్నాడు. నిమజ్జనోత్సవం సందర్భంగా ఎస్ఐ అశోక్ బందోబస్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. నిమజ్జనోత్సవ కార్యక్రమం డీజే ఆర్కెస్ట్రాల మధ్య ఘనంగా కొనసాగింది.

టీడీపీ కార్యాలయంలో మిలాదు ఉన్ నబీ పర్వదినం

వినుకొండటౌన్, సెప్టెంబరు 16: స్థానిక టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఆదేశాల మేరకు పట్టణ అధ్యక్షుడు ఆయుబ్ ఖాన్ ఆధ్వర్యంలో మిలాదు ఉన్ నబీ పర్వదినం సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు మాట్లాడుతూ మానవులంతా ఒక్కటేనని ప్రతి ఒక్కరు పరస్పరం ప్రేమభావం, శాంతిభావన కలిగి ఉండాలని ప్రవక్త బోధించారన్నారు. హింసకు వ్యతిరేకంగా, శాంతిని బోధిస్తూ ప్రవక్త రాళ్ళదెబ్బలను భరించారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి షమీమ్ ఖాన్, సౌదాగర్ జానీ బాష, షేక్ ఖాసిం, దస్తగిరి, చికెన్ బాబు, నాగూర్, ఎలీజర్, తదితరులు పాల్గొన్నారు.

జీవో నెంబర్ 84ను రద్దు చేయాలి: ఎస్టీయూ

చిలకలూరిపేట, సెప్టెంబరు 16: మున్సిపల్ ఉపాధ్యాయులను విద్యాశాఖలో విలీనం చేస్తూ విడుదల చేసిన జీవో నంబర్ 84ను రద్దు చేయాలని ఎస్టీయూ డైరీ కమిటీ కన్వీనర్ పోటు శ్రీనివాసరావు సోమవారం డిమాండు చేశారు. పట్టణంలో జరిగిన సంఘం సమావేశంలో మాట్లాడుతూ ఈ జీవో వల్ల మున్సిపల్ ఉపాధ్యాయులకు, మున్సిపల్ స్కూల్స్‌కు ఎటువంటి ఉపయోగం లేకపోగా తీవ్ర నష్టం కలిగిస్తుందని అన్నారు. గత నాలుగేళ్లుగా బదిలీలు, పదోన్నతులు జరగలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చొరవచూపి వెంటనే బదిలీలు పదోన్నతులు చేపట్టాలని ఎస్టీయూ డిమాండ్ చేస్తోందని అన్నారు. మొన్న జరిగిన ఉపాధ్యాయుల సర్దుబాటులో జిల్లా పరిషత్ ఉపాధ్యాయులతో మున్సిపల్ హైస్కూల్ పోస్టులు భర్తీ చేశారన్నారు. వారిని వెనక్కి పంపి మున్సిపల్ ఉపాధ్యాయులతో భర్తీ చేయాలని కోరారు. ప్రావిడెంట్ ఫండ్ అకౌంట్ ఏర్పాటు చేయాలని, బదిలీలు పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయాలని ఎస్టీయూ డిమాండ్ చేస్తున్నదని అన్నారు. సమావేశంలో సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి వినుకొండ అక్కయ్య, పట్టణ అధ్యక్షులు మేకల కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి వడ్లాన జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌డబ్ల్యూఎఫ్ వ్యవస్థాపక దినోత్సవం

చిలకలూరిపేట, సెప్టెంబరు 16: సీఐటీయూ అనుబంధ ఆర్టీసీ ఎస్ డబ్ల్యూఎఫ్ (స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్) 46వ వ్యవస్థాపక దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా గుంటూరు జిల్లా సంఘం కార్యదర్శి రవిశంకర్ విచ్చేసి ఆర్టీసీ బస్టాండ్ వద్ద జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులు పలు ఇతర సమస్యలతో పాటు అనేక రోజువారీ సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు. ఈ సంస్థలో ఉన్నన్ని వేధింపులు ఏ ప్రభుత్వ రంగ సంస్థలో లేవన్నారు. చిన్న చిన్న సమస్యలకు కూడా కేసులు పెట్టి సంవత్సరాల తరబడి ఇంక్రిమెంట్లు ఆపడం, ప్రమోషన్లు, రిమూవ్‌లు, సస్పెన్షన్లు లాంటి ఘటనలు ఈ ఒక్క ఆర్టీసీలోనే ఉన్నాయన్నారు. అనేక పోరాటాలతో సాధించుకున్న జీఓ 1/2019 సక్రమంగా అమలు కావటం లేదన్నారు. ఆర్టీసీ పని విధానంలో మార్పులు రావాలని ఎస్ డబ్ల్యూ ఎఫ్ కోరుతుందన్నారు. ఆర్టీసీలో ప్రైవేటు బస్సుల పద్ధతి ఆపాలని, కొత్త బస్సులను కొనాలని, 2012 నుంచి రిక్రూట్‌మెంట్లు లేవని చెప్పారు. ప్రయాణికులకు సరిపడా బస్సులు కొనాలని, కాలం చెల్లిన బస్సులను తొలగించాలని, లక్షలకు లక్షలు కిలోమీటర్లు తిరిగిన బస్సులతో మైలేజీ తీసుకు రావాలని డ్రైవర్లను ఇబ్బందిపెట్టటం అన్యాయమన్నారు. కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు రూ.7, 8 వేలతో పనులను చేయిస్తూ శ్రమ దోపిడీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

నూతన కమిటీ ఎన్నిక

అనంతరం సీఐటీయూ కార్యాలయంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎస్‌డబ్ల్యూఎఫ్ చిలకలూరిపేట యూనియన్ గౌరవ అధ్యక్షుడిగా పేరుబోయిన వెంకటేశ్వర్లు, అధ్యక్షుడిగా వి.యోహాను, ప్రధాన కార్యదర్శిగా టి.ఫణిరాజ్‌కుమార్, జాయింట్ సెక్రటరీగా వీజీనాయక్, ఎస్‌కే జిలాని, వైస్ ప్రెసిడెంట్ టీఎస్‌రావు, ఎం.విజయశాంతి, పబ్లిసిటీ సెక్రటరీగా టీ రోశయ్య, ట్రెజరర్‌గా జీవీ సుబ్బారావు, గ్యారేజ్ సెక్రటరీగా ఎస్ సాంబశివరావు అసిస్టెంట్ సెక్రటరీగా వి ఆశీర్వాదంలను ఎన్నుకున్నారు.